వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శనివారం 14, అక్టోబర్ 2023 16పేజీలు

## బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలి



2లో..

# కాంగ్రెస్ కు పొన్నాల గుడ్‌బై



### జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఛాన్స్?

2 లో..

**జనగామ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగిన తరువాత ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంటే పార్టీలలో జంపింగ్‌లు పెరిగిపోతున్నారు. వివిధ పార్టీలలో కీలక నేతలు ఊహించని విధంగా అధినాయకత్వానికి షాక్ ఇస్తూ పక్క పార్టీల పంచన చేరుతున్నారు. తాజాగా మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ మేరకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కు లేఖను పంపించారు పొన్నాల లక్ష్మయ్య. అభ్యర్థుల ఎంపిక విషయంలోనే ఆయన తీవ్ర అసహనానికి గురై రాజీనామా చేస్తున్నట్టు సమాచారం. పొన్నాల లక్ష్మయ్య తన రాజీనామా లేఖలో కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపించారు. పార్టీలో తనకు అవమానం జరిగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అమ్మకానికి పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సి-విజిల్ యాప్ ద్వారా ఎలాంటి ఫిర్యాదులైనా చేయవచ్చు



జిల్లాఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య

16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సి-విజిల్ యాప్ ద్వారా ఎలాంటి ఫిర్యాదులైనా చేయవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సి-విజిల్, ఐటీ కమ్యూనికేషన్స్ సిబ్బందికి శిక్షణ తరగతులు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ట్రేనర్స్‌చే పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.

## అధ్వానంగా ఐటిడిఏ పరిపాలన..?



16లో..

మేడారం, ప్రభాతవార్త :ఆదివాసీల అభివృద్ధి కోసం ఐటిడిఏ కార్యాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెలకొల్పారు. కానీ ఐటిడిఏ పరిపాలన ఆదివాసీల అభివృద్ధిపై శ్రద్ధ పెట్టడం లేదని అధ్వానంగా మారిందని, ఆరోపణలు వస్తున్నాయి. పదేండ్ల కాలంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పట్టించుకోకపోవడంతో అందులో పనిచేస్తున్న ముగ్గురు అధికారులే రాజ్యమేలుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

వెనుకబడిన ఏజెన్సీ ఆదివాసీల అభివృద్ధి

గ్రీవెన్స్ డేలో అర్జీల పరిష్కారం ఏది ..?

కాలయాపన చేస్తున్న పాలకమండలి సమావేశం

అభివృద్ధిలో అడుగంటి పోతున్న పథకాలు

## ఏనుమాముల మార్కెట్‌ల్లో కలెక్టర్ తనిఖీ



16లో..

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి
ఏనుమాముల మార్కెట్ ఆవరణలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి తనిఖీ చేశారు.ప్రతి నెల చేసే తనిఖీల్లో భాగంగా కలెక్టర్ సందర్శించారు.

## ఎలక్షన్లు అనగానే ఆగం కావొద్దు

### ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



16లో..

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి
ఎలక్షన్లు అనగానే ఆగం కావద్దని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ కన్వీనర్‌ల

# హుజూరాబాద్‌లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**- కార్యకర్తలు, నాయకులు పార్టీ వెంటే.. రాష్ట్ర ఉపాధ్యక్షులు కెప్టెన్ లక్ష్మికాంతారావు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి బలమైన ప్రజానీకం, కార్యకర్తలు, నాయకులు, అన్ని వర్గాల వారు పార్టీ వెంటే ఉన్నారని, 10సంవత్సరాలలో నియోజకవర్గంలోని జరిగిన అభివృద్దే.. బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తుందని, మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెప్టెన్ వి లక్ష్మికాంతారావు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ మండలం సింగాపూరంలో కెప్టెన్ లక్ష్మికాంతారావును మర్యాదపూర్వకంగా కలిసారు. గంట పాటు నియోజకవర్గంలోని ప్రతిపక్ష రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి బలాబలాలు, వారి బలహీనతలు, వారి వల్ల ఎదురయ్యే సమస్యలపై సమలోచనలు చేసినట్లు తెలిసింది. అనంతరం కెప్టెన్ లక్ష్మికాంతారావు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి డోకాలేదన్నారు. పార్టీ ఆవిర్భావించిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ రథసారధి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మీద ఉన్న నమ్మకంతో ఇప్పటి వరకు ఆరుసార్లు హుజురాబాద్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టాం కట్టారని, ఆ నమ్మకానికి తగ్గట్టు నియోజకవర్గంలో కొట్లాది రూపాయలతో అన్ని వర్గాల ప్రజల డిమాండ్ మేరకు సమూచిత స్థానం కల్పించి, అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రేపు రానున్న కాలంలో పూర్తి స్థాయి మౌళిక సదుపాయాలు శ్రీకారం చుడతామన్నారు. బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో ప్రజల సంపూర్ణ మద్దతు ఉన్నదని, కెప్టెన్ లక్ష్మికాంతారావు పూర్తి భరోసా వ్యక్తం చేసారు. 2021లో జరిగిన ఉప ఎన్నికలో వ్యక్తిమీద ఉన్న సానుభూతితో ఆనాడు ఫలితం తారుమారు అయిందని, ఈనాడు భారతీయ జనతా పార్టీకి హుజురాబాద్‌లో కానీ, రాష్ట్ర నలుమూలాల కానీ ఎక్కడ గెలుపొందే అవకాశం లేదని లక్ష్మికాంతారావు జోస్యం చెప్పారు. రేపు రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతున్నదని, హైట్రిక్ ముఖ్యమంత్రిగా కేసిఆర్ చరిత్ర పూటల్లో నిలుస్తారని కెప్టెన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుమ్ములాటలతో సతమతమవుతున్నదని, రాష్ట్రంలో రేపు జరిగే ఎన్నికలలో ఆ పార్టీ ప్రతిపక్ష పార్టీ హోదాలో నిలుస్తుందని, అంతకుమించి ఆ పార్టీ అధినేతలు కంటున్న కలలు అవి పగటికలలు అని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి యువకుడు, ఉత్సాహ వంతుడని, అధిష్టానం ఒప్పించి, మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకువచ్చే సత్తా ఉన్న నాయకుడని, ఒక్కసారి ప్రజలు పెద్ద మనస్సుతో కౌశిక్‌రెడ్డిని ఆశీర్వదించాలని కెప్టెన్ లక్ష్మికాంతారావు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతనిధులు, కష్టించి కృషి చేయాలని పార్టీలో వ్యక్తులు ముఖ్యం కాదని, పార్టీ ముఖ్యం అని ఆయన అన్నారు. తాను నియోజకవర్గ పరిస్థితులపై ఏరోజుకు ఆరోజు సమాచారం తెలుసుకుంటున్నానని, అన్ని గ్రామాల పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు ఎదో పథకం చేరిందని, ఆ అభివృద్ధి పనులపై ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం ఉందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారు

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి అక్రమాలతో నడుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంపైన ప్రజలు విసిగిపోయారని ప్రజలందరూ బిజెపివైపు చూస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వివిద మండలాలనుండి వివిధ పార్టీలనుండడి వచ్చిన మహిళలు బిజెపిలో చేరగా వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజకవర్గంలో రోజురోజుకు బిజెపి పార్టీ పట్ల ఆదరణ పెరుగుతుందన్నారు. ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు మనుగడలేకుండా పోయిందన్నారు. మంథనిలో 40సంవత్సరాల నుండి కాంగ్రెస్, 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ దౌర్జన్యాలను చూసి ప్రజలు విసిగి పోయారని వీరి అసమర్థ పాలనకు చరమగీతం పాడేవిధంగా ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. అవినీతి అక్రమంగా ఆస్థులు సంపాదించుకుని మళ్లీ ప్రజలను మోసం చేయటానికి డబ్బు సంచులు, మద్యం సీసాలతో వస్తున్నారని అలాంటి వారికి ప్రజలు తగిన విధంగా బుద్దిచెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార పార్టీ ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్‌పటేల్, చిలువేరి సతీష్‌కుమార్, బూడిద తిరుపతి, బోసెల్లి మౌనిక, బోగోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అన్ని రకాల అభివృద్ధి

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల అభివృద్ధి చెందిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 19వ వార్డు జంబిగద్దెకు చెందిన 200 మంది గౌడ సంఘం,మైనార్టీ,ఇతర వర్గాల యువకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జగిత్యాల అభివృద్ధి చెందిందని,ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల అభివృద్ధిపై రాష్ట్ర ఏర్పాటు తర్వాత జగిత్యాల అభివృద్ధిపై ఒకసారి చర్చ చేయాలని అన్నారు.యువకులకు, మహిళలకు,వృద్దులకు అన్ని వర్గాల ప్రజలకు కెసిఆర్ అంటే ఒక భరోసా అని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రం చేయడం,మెడికల్ కాలేజి మంజూరు చేయడంతో సామాన్యులకు ఉపయోగమని అన్నారు.సీటి స్కాన్,డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసుకున్నామన్నారు.జిల్లాగా చేయడంతో 56 రకాల ప్రభుత్వ విభాగాలు జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రజలకు పరిపాలన సౌలభ్యం కలిగిందన్నారు.500 కోట్లతో మెడికల్ కాలేజి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.600 పడకలు ఆసుపత్రిగా మారనుందన్నారు.134 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం గొప్ప విషయమన్నారు.రోజూ 3 వేల వరకు ఉచిత పరీక్షలు, పట్టణంలో రోడ్లు,డివైడర్‌లు,వైకుంఠ దామాలు, పార్కులు, మార్కెట్‌లు, ఓపెన్ జిమ్‌లు, బతుకమ్మ తంతేలు, అభివృద్ధి చేసుకున్నామన్నారు. కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్,కెసిఆర్ కిట్,రైతు బంధు, భీమా, ఆరోగ్య మహిళ ఇలా అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన బస్తీ మన బడితో పాఠశాలలో మౌళిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. యావర్ రోడ్డును 1000 మీటర్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రైనేజితో చేయడం జరిగిందన్నారు. అమరవీరుల స్తూపం, లింగం చెరువు అభివృద్ధి కుటుంబంతో వెళ్లి ఆస్వాదించాలని కోరారు. కులాలు,మతాలు,అతీతంగా పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు.9 జూనియర్ గురుకుల కళాశాలలు,మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు జరుగుతున్నాయని అన్నారు.హైదరాబాద్ తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా జగిత్యాల అని కెటిఆర్ సోషల్‌మీడియా వేదికగా ప్రశంసించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చారిత్రాత్మక విషయం ఇంకా 800 పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఉన్నాయన్నారు.మరోసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేసి చూపిస్తామని కోరారు. లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, గట్టు సతీష్, కౌన్సిలర్‌లు ముస్కు నారాయణరెడ్డి, క్యాదాసు నవీన్, పంబాల రామ్‌కుమార్, పట్టణ ఉపాధ్యాక్షులు ఒల్లెం మల్లేశం, సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ అలిశెట్టి వేణు,నాయకులు రంగు మహేష్, రామకృష్ణ, రాగుల రాజు, రాజ్‌కుమార్, మతీన్, గాజుల ప్రతాప్‌గౌడ్, క్యాదాసు నాగయ్య,అనిల్,కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, యూత్ ఉప అధ్యక్షులు పవన్‌గౌడ్,నుకపల్లి రాజన్న, ప్రసాద్‌గౌడ్, అమీన్, మొసిన్, అతెమ్మద్‌ఉల్ హక్, జలీల్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు.శుక్రవారం మండలంలోని రాయపర్తి, కాట్రాపల్లి, బురహాన్ పల్లి, కోలన్‌పల్లి, జయరామ్ తండా(కె) గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పర్వతగిరిలోని ఆయన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలలోని ప్రతీ ఇంటికి,ప్రతీ గడపకు వెళ్లి గత పదేళ్లలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు.బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చిర్జి గుడిపూడి గోపాల్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూస మధు, జిల్లా నాయకురాలు కాంచనపల్లి వనజరాణి, సర్పంచ్లు గారే నర్సయ్య, సూదుల దేవేందర్, బోనగిరి ఎల్లయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, బిజ్జల సంధ్య సోమన్న, మండల నాయకులు ఎండి ఉస్మాన్, పోగులకొండ వేణు, సత్యం, బండెల బాలరాజు, రామారావు, గుడ్ల గురునాథం, ఐత కుమార్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు పొన్నాల గుడ్‌బై

(మొదటి పేజీ తరువాయి..)

సొంత పార్టీలోనే తమను పరాయి వాళ్ల లాగ చూస్తున్నారని పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు.ఈ మేరకు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు పొన్నాల లక్ష్మయ్య వెల్లడించారు. సర్వేల పేరుతో సీట్లను ఇవ్వకుండా కుట్రలు జరుగుతున్నాయి అంటూ మండిపడ్డారు. ఇక తాజాగా కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటారని ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఆయన జనగామ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికల బరిలో ఉంటారని ప్రధానంగా చర్చ జరుగుతుంది. అయితే ఇప్పటికే జనగామ నుండి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల బరిలో ఉంటారని కేటీఆర్ ప్రకటించినప్పటికీ, అధికారికంగా అభ్యర్థిని ప్రకటించని నేపథ్యంలో నిర్ణయం మారే అవకాశం కనిపిస్తుంది.సీనియర్ బీసీ నాయకుడైన పొన్నాల లక్ష్మయ్యకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్టుగా సమాచారం. దీనిపై సీరియస్ గా ఆలోచిస్తున్న ఆయన పొన్నాల లక్ష్మయ్యను జనగామ బరిలోకి దింపి కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇవ్వాలనుకుంటున్నారు అని ప్రగతి భవన్ వర్గాల భోగట్టా.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేద ప్రజలకు సమగ్ర న్యాయం జరిగిందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. దేశంలో పేద ప్రజలకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని, పెద్ద పెద్ద ప్రైవేట్ సంస్థలు జాతీయం చేసి పేదల అందరికీ న్యాయం చేసిన చరిత్ర స్వర్గీయ ఇందిరా గంధీ చరిత్ర అని, ఇప్పుడు దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజలకు తిరిగి మంచి రోజులు వచ్చినట్లేనని ఆయన అన్నారు. రామగుండం నియోజక వర్గంలో జరుగుతున్న ప్రజా దీవెన యాత్రలో భాగంగా శుక్రవారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజలు ముఖ్యంగా యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మక్కాన్‌సింగ్ ఈ సారి ప్రజాప్రతినిధిగా ప్రజల ఆశీర్వాదం పొందుతారని ప్రజలు భావిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన ప్రజాదీవెన యాత్ర శుక్రవారం విజయవంతంగా జరిగింది. కార ఒపరేషన్ పరిధిలోని 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి, 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి ఉమా దేవి ఆధ్వర్యంలో, 26వ డివిజన్ అధ్యక్షులు గుంపుల తిరుపతి, సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలు ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కెసిఆర్‌ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం, మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ అంటూ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ, ప్రజలను గోస పెట్టిన ప్రభుత్వానికి ఘోరీ కట్టాలని అన్నారు. 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న నన్ను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ సెల్, బిసి సెల్, వివిధ డివిజన్ అధ్యక్షులు, మహిళా, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, వివిధ డివిజన్ నివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నమ్ముకున్న నాయకులే నట్టేట ముంచారు

**నేను బిఆర్ఎస్ కార్యకర్తను కాదా**
**నాకు సెంటు వ్యవసాయ భూమి లేదు**
**గృహలక్ష్మీలో తన పేరు ఎందుకు తొలగించారు**
**డబ్బులు ఇవ్వలేదనే తన పేరును తీసేశారా**
**కమలాపురంలో బిఆర్ఎస్ కార్యకర్త ఆవేదన**





**మంగపేట అక్టోబర్13, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ పథకాలను వారి బంధువులకు, వారిఅనుచరులకు, డబ్బులు ఇచ్చిన వారికి ఇస్తున్నారని తెలంగాణా ఉద్యమ సమయం నుండి పార్టీ జెండాలు మోసిన వారికి గృహలక్ష్మి పథకంలో చోటు లేదని బిఆర్ఎస్ కార్యకర్త గోళ్ళ అమ్మాయక్క ఆరోపించింది. ఇళ్ళు ఇస్తామని చెప్పి మోసం చేశారని తనకు సెంటు వ్యవసాయ భూమి లేదని కూలి పనులు చేసుకుని కాలం వెల్లదీస్తున్నానని గాలి వస్తే పడిపోయే ఇంటిలో ఉంటున్నాని నాపరిస్థితి చూసైనా స్థానిక బీఆర్ఎస్ నాయకులకు కనికరం కలగడం లేదని మాకు ఇళ్ళు రాకుండా ఉంటే మాకాలనీలో ఏవిధంగా ఓట్లు అడగటానికి వస్తారో చూస్తా అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది.

తెలంగాణా వస్తే తమకు ప్రభుత్వ పథకాలు అందుతాయని తమ బతుకులు బాగుపడతాయని అనుకుంటే ఉన్నది కూడా పోయోలా ఉన్నాయని తనకు ఇళ్ళు లేదని ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం పెట్టిందని ఇళ్ళు లేని పేద వాళ్ళకు ఇళ్ళు ఇస్తారని ఆశతో అన్నీ పత్రాలు తయారు చేసుకున్నామని కలెక్టర్, తహశీల్ధార్, పంచాయితీ కార్యదర్శి వారందరికీ ధరఖాస్తు చేసుకున్న పత్రాలు ఉన్నాయని తనకు ఇళ్ళు తప్పకుండా వస్తుందని 3నెలల క్రితం రూపాయలు 50వేలు వడ్డీకి తీసుకుని ఉంచానని ఇళ్ళు వస్తే ఖర్చులకు ఉంటాయను కుంటే అసలు ఇళ్ళే రాలేదని అమ్మాయక్క కన్నీటి పర్యంతమైంది.

కమలాపురానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గృహలక్ష్మి ఇళ్ళ జాబితా తయారు చేశారని జాబితాలో ముందు పేరు నాదే అన్నారని వారి మాయ మాటలు నమ్మడంతో నమ్మించి మోసం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి జాబితాను తయారు చేసిన నాయకులు వారి కుటుంబ సభ్యులకు, బందువులకు, వారి అనుచరులకు, డబ్బులు ఇచ్చిన వారికి జాబితాలో పేర్లు రాశారని తాను డబ్బులు ఇవ్వలేదని అందుకే తన పేరును తొలగించారని ఇదే విషయాన్ని గత వారం రోజుల క్రితం కమలాపురం గొళ్ళవాడలో నాయకుల సమావేశం ఏర్పాటు చేశారని ఆసమావేశంలో జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, గ్రామ పెద్దల సమక్షంలో నిలదీయడం జరిగిందని ఆసమయంలో కూడా బీఆర్ఎస్ నాయకులు తన నోరు నొక్కారని ఆమె తెలిపారు. బిఆర్ఎస్ నాయకులకు పొలాలు ఉన్న వాళ్ళు, బవంతులు ఉన్న వాళ్ళు, డబ్బు ఉన్నవాల్లే కనిపిస్తున్నారని నేను బీఆర్ఎస్ పార్టీలో పని చేసిన సమయంలో ఈనాయకులంతా ఎక్కడ ఉన్నారని అమె ప్రశ్నించారు. తనకు ఇళ్ళు రాకుంటే ఓట్లకు ఏమొఖం పెట్టుకుని నాయకులు వస్తారని అప్పుడు వారిని నిదీస్తానని ఆమె నాయకులను హెచ్చరించారు. నేను ఎవరినీ ఇళ్ళు రాయమని అడగను నాకంటే గ్రామంలో పేదవాళ్ళు ఎవరు ఉన్నారని ఇళ్ళు రాకుంటే నేను చేయాల్సింది చేస్తానని ఆమె హెచ్చరించారు.

# నేరాలు-దారుణాలు

## గంగమ్మ ఒడిలోకి బొడ్డెమ్మ తల్లి



**నల్లబెల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

9 రోజులుగా మండలం లోని అన్ని గ్రామాలలో అట్టహాసంగా జరిగిన బొడ్డెమ్మ ఆట శుక్రవారంతో బొడ్డెమ్మ ఆట ముగిసింది.ఈ నేపథ్యంలో బొడ్డెమ్మను ఊరేగింపుగా కోలాటాలు డప్పు చప్పులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పాటలతో మహిళలు తీసుకువెళ్లి సమీప చెరువులో నిమజ్జనం చేశారు.మొత్తానికి గంగమ్మ ఒడిలోకి బొడ్డెమ్మ చేరడంతో ఈ ఘట్టానికి తెరబడింది.నేడు శనివారం పితృ అమావాస్య ప్రారంభంలో భాగంగా మొదటి రోజు బతుకమ్మ సందడి ఎంగిలి పూలతో ప్రారంభమై మరో 9 రోజులు కొనసాగి చివరి రోజు సద్దుల బతుకమ్మగా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా పువ్వులను భగవంతుని రూపంలో కొలుసుకొని సమీప చెరు వులో నిమజ్జనం చేస్తారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థంభాన్ని ఢీకొట్టిన బైక్

**ఒకరికి తీవ్ర గాయాలు**



**గంగారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ద్విచక్రవాహనం అదుపుతప్పి స్థంభానికి ఢీకొనగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పెద్దఎల్లాపురం శివారులో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జంగాల పల్లి గ్రామానికి చెందిన వాసం ఆదినారాయణ తన ద్విచక్రవాహనంపై శుక్రవారం కామారం గ్రామం నుండి తమ గ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని పెద్ద ఎల్లాపురం గ్రామ శివారులో ద్విచక్రవాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్థంభానికి ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆదినారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అక్కడికి చేరుకున్న ఆ గ్రామ ఆదర్శయూత్ సభ్యులు ఆదినారాయణను తొలుత స్థానిక ఆసుపత్రికి ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం నర్సంపేట తరలించారు.

## ప్రమాదవశాత్తు పల్లె రుచులు హోటల్ దగ్ధం

**అగ్ని ప్రమాదంలో రూ.3 లక్షల ఆస్థి నష్టం**
**సంఘటన స్థలాన్ని సందర్శించిన జడ్పీ చైర్మన్ నాగజ్యోతి, టిఎస్‌రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**

**ములుగు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**



ములుగు మండలంలోని జంగాల పల్లి ఎర్రిగట్టమ్మ వద్ద ఉన్న పల్లె రుచులు హోటల్ ప్రమాదవశాత్తు శుక్రవారం దగ్ధమైంది. హోటల్‌లో వంట చేస్తుంటే నూనె గిన్నె నుండి వచ్చిన ఆవిరులకు మంటలు అంటుకుని ఎగసిపడి మంటలు వ్యాపించి హోటల్ పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి మంటలు ఆర్పి ప్రక్కన ఉన్న పెట్రోల్ బంకుకు వ్యాపించ కుండా చర్యలు తీసుకున్నారు. అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, వెంకటాపూర్ మండల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి

**-పశువులను కాపాడుకోవాలి**

**దుగ్గొండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పశువు సంపదను పెంపొందించు కోవాలని పశువు వైద్యాధికారి రాంమోహన్ అన్నారు. మండలం లోని రేఖంపల్లి గ్రామంలో శుక్రవారం పశు సంవర్ధక శాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు.78 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.పశువులకు గాలికుంటి వ్యాధులు రాకుండా రైతులు చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ బాలాజీ, దేవేందర్ రావు, జహంగీర్, రాజ్‌కుమార్, ప్రసాద్, కుమారస్వామి, లక్ష్మినారాయణ, అక్బర్, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## అన్నపై దాడి చేసిన తమ్ముడు

**ఏటూర్‌నాగారం,అక్టోబర్ 13, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని రెండవ వార్డుకు చెందిన భట్ట కుమార స్వామిని చిన్నాన కుమారుడైన విజయ్ గర్షణ పడి విజయ్ కుమారస్వామిని క్రరతో దాడి చేయడంతో తలపగలడంతో పాటు చెయ్యికూడా విరిగి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చేటుచేసుకుంది. గాయా లపాలైన కుమార స్వామిని స్థానిక సమాజిక వైద్యశాలకు తరలించగా, వైద్యులు ప్రాథమిక చికిత్స అందజేసి మెరుగైన వైద్యం



కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. కుమారస్వామికి అధిక రక్త స్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే .... కుమార స్వామి తండ్రి భట్ట మల్లయ్య మరియు విజయ్ తండ్రి భట్ట లక్ష్మయ్యలు అన్నదమ్ములు. కాగా వీరి భూమి పాలుపంచుకోవడంలో తలెత్తిన వివాదాలే ఘర్షణకు దారి తీసినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఇంట సౌభాగ్యం:మాజీ ఎమ్మెల్యే దొంతి



**నల్లబెల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రతి ఇంట సౌభాగ్యం ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యుడు దొంతి మాధవ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల యూత్ నాయకుడు గుగులోతు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు, పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరితో పాటు 15 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పిన దొంతి మాట్లాడుతూ ప్రజలకు నేరుగా ఎలాంటి రాజకీయాలు లేకుండా సంక్షేమ పథకాలు అందించేది దేశంలో కేవలం ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు.ఇది గమనించిన వివిధ పార్టీల కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంగళదాస రమేష్, వర్షం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్

**నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



సమాజంలో ఉన్న ముదిరాజ్ కులస్తులకు రాజకీయపరంగా అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు,ఇటీవల నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పొన్నం మొగిలి అభినందన సభ శుక్రవారం పట్టణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ కులస్తులను ఆదుకునేందుకు ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపారన్నారు. రాజకీయపరమైన పదవులను సైతం ముది రాజ్‌లకు కట్టబెట్టిన ఘనత కేసీఅఆర్‌దేనని అన్నారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి నర్సంపేటలో భూమి కేటాయించి ఆత్మగౌరవ భవనాన్ని సైతం నిర్మించామన్నారు.సామాజిక వర్గాల ఐక్యతను విచ్చిన్నం చేయాలనే ప్రతిపక్షాల కుట్రను అన్ని విధాల కట్టడి చేశామన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ పొన్నం మొగిలిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాజ్‌కుమార్, గుంటుక సోమయ్య, చొప్పరి సోమయ్య, గోనెల పద్మ, అమర్‌చంద్, ఈర్ల నరసింహా రాములు, మోటం రవి, తదిరతులు పాల్గొన్నారు.అదేవిధంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాకతీయ యూనివర్శిటీ పాలకవర్గ సభ్యులు బిసీప రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జి గుండాల మదన్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని పొన్నం మొగిలిని అభినందించారు.




# ఎన్నికల ఉల్లంఘన జరుగకుండా చర్యలు చేపట్టాలి

**మహముత్తారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడారు. ఈనెల 9వ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తానా నియామవళి అమలులోకి వచ్చినందున ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎలాంటి ఉల్లంఘన జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి సంఘటన జరిగన వెంటనే తాసీల్దార్ లేదా



మోడల్ కోడ్ అధికారి మండల పరిషత్ అభివృద్ధి

అధికారికి తెలియజేయాలని తెలిపారు. అనంతరం ఉపాధి పథకం పనికి ప్రతి గ్రామంలో 75మంది కూలీలు పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే రైతులకు హర్టికల్చర్ కల్పించి ప్రతి గ్రామంలో రైతులతో రిజిస్ట్రేషన్ చేపించాలని ఆదేశాంచారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాస రావు, ఏపిఓ మోరె కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయత కార్యదర్శులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



**గణపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

గణపురం మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభాధిపతి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సిరికొండ మధుసైదనాచారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 25కేజీల కేక్ కట్ చేసి బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొలసాని లక్ష్మీనర్సింహ రావు, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెతే కరుణాకర్ రెడ్డి, పిఏసిఎస్ ;ఐర్మన్ పూర్ణచంద్ర రెడ్డి, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, సీనీయర్ నాయకులు బైరగాని కుమారస్వామి, ముక్కెర సాయిలు, డైరెక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకన్న, వడ్లకొండ నారాయణ, పాశిగంటి రామకృష్ణ, మారగాని శ్రీనివాస్ గౌడ్, గుర్రం తిరుపతి గౌడ్, రత్నం రవి, మామిడి నరసింహస్వామి, ఆకుల తిరుపతి, కొవ్వూరి శ్రీను, నారగాని కిషోర్, మధుసూదనాచారి, అభిమానులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపటి నుండి దుర్గాదేవి నవరాత్రి వేడుకలు

**కాటారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



కాటారం మండల కేంద్రంలో రేపటి నుండి కాటారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు జరుపబడునని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కావున రోజువారి నిత్య పూజలు కార్యక్రమాలు ఉంటాయని, తప్పకుండా విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని తెలిపారు. బీరెల్లి అంజయ్య గృహం వద్ద రోజువారి కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం తరపున ఉంటాయని తెలిపారు. కావున అమ్మవారి కృపకు ఆశీర్వచనం పొంది దీవెనలు పొందాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ తెలిపారు.

## భాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**కేసముద్రం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

విలేజి కేసముద్రంకు చెందిన తాపీ మేస్త్రీ గడ్డ మురళి ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సూచన మేరకు మృతుడి కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసారు. మురళి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమటం స్వామి, రడం చిన్నవెంకన్న, కదిర చక్రవపాణి, పల్లందాస్ రవి, ఊట్కూరి శ్రీను పాల్గొన్నారు.

## కళాశాలలో బతుకమ్మ వేడుక



**కేసముద్రం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

కేసముద్రం ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహిం చారు. కళాశాల విద్యార్థులు తీరొక్క పూలతో తయారు చేసి తీసుకువచ్చిన బతుకమ్మలను ప్రాంగణంలో ఉంచి కోలాటాలు, నృత్యాలు, బతుకమ్మ పాటలతో సందడి చేసారు. కళాశాలతో పాటు మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో కూడా బడి బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్, ఎన్ఎస్ఎస్ పిఓ కృష్ణప్రసాద్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై పట్టింపేది ..?

**-గాలికి వదిలిన గ్రామసభల నిర్వహణ**

**-కార్యదర్శులు గత ఏడాది చేసినట్లు పారిశుద్ధ్య పనులు ఇప్పుడేవి..?**

**-కొన్ని గ్రామాల్లోనే పనులు**

**-మిగతా గ్రామాలలో ఎగనామం**

**-అధికారుల పర్యవేక్షణ కూడా పట్టింపులేనట్లుగానే**

**మేడారం, ప్రభాతవార్త :**



ప్రజలు ఇబ్బందులు పడకుండా అనారోగ్యానికి గురి కాకుండా ఉండేందుకు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంటుందనే విమర్శలు వస్తున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య పనులను పక్కన పెట్టినట్లుగానే కనిపిస్తుందంటున్నారు. ప్రజాప్రతినిధులు, మహిళలు పలు గ్రామాల యువకులు కార్యదర్శుల పనితీరును ముక్కున వేలేసుకుంటున్నారు. గత ఏడాది చేసినట్లుగా ఈ ఏడాది చేయకుండా చేతులు దులుపుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సర్పంచ్‌లు, పదే పదే పారిశుద్ధ్య పనులపై కార్యదర్శులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే పారిశుద్ధ్య పనులపై శ్రద్ధ పెడుతున్నారు. మేడారం, తాడ్వాయి, బందాల, రంగాపురం గ్రామాల్లో ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ కూలీలతో పనులు చేపిస్తున్నారు. మిగతా గ్రామాలలో పనులు డొల్లతనంగా కనిపిస్తుందంటున్నారు. ఈ పనులపై మండల ప్రత్యేకాధికారి మిగతా అధికారులు పర్యవేక్షణ చేస్తే బాగుంటుంది. ఈ అధికారులు పట్టింపులేనట్లుగా ఉండడంతో కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకు అనే చందంగా పంచాయతీ కార్యదర్శులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

## వైద్య సేవలను వినియోగించుకోవాలి

**మహముత్తారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు అందించేందుకు రోగులకు వైద్యాధికారి సందీప్ వైద్య సేవలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ నేరుగా ఆరోగ్య కేంద్రంకు వచ్చి వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతుల యొక్క లాభాదాయాకలను పెంపొందించుకోవాలి

-మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్



**మహముత్తారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

రైతలు యొక్క లాభాధాయాకలను పెంపొందించుకోవాలని మహముత్తారం మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్ అన్నారు. పోలారం గ్రామంలో ఎక్స్‌టెన్షన్ ఎడ్యూకేషన్ ఇన్సిట్యూట్ ఎవర్ గ్రీన్ ఎనర్జీ నాబార్డు వారి సహకారంతో రైతుల యొక్క లాభాదాయకతను పొంపొందించేందుకు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఇఇఐ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ ఎం.జగన్‌మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష, ఇఇఇఐపిఎల్(సిఇఎండి) ప్రసాదరావు, జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలు



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మండలకేంద్రంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి జన్మతిన వేడుకలను శుక్రవారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేశారు. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొడారి రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గురి తిరుపతి రావు, జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి సుజాత-సంజీవరెడ్డి, సొసైటీ ఛైర్మన్ నర్సింగారావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, స్థానిక ఎంపిటీసీ ఎర్రబెల్లి వనిత పున్నంచందర్ రావు, మాజీ సొసైటీ ఛైర్మన్ బక్కిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌ను విజయవంతం చేద్దాం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :**

కేయూ వేదికగా డిసెంబరు 28, 29, 30 తేదీలలో నిర్వహించు ప్రతిష్టాత్మక ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ 82వ సెషన్‌ను విజయవంతం చేద్దాం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ అతిథి గృహంలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ విశ్వవిదానయలయ మానిటరింగ్ కమిటీతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశ దిశా నిర్దేశనం చేశారు. సమన్వయంతో కలిసి ఒక టీంగా పనిచేయాలని, కేయూ ప్రతిష్ఠను మరింత ముందుకు తీసుకపోవాలని అన్నారు. ప్రారంభం నుంచి ముగింపు సమావేశం వరు ఒక ప్రణాళికాబద్ధమైన ఆలోచనతో ముందుకు పోవాలన్నారు. తదనుగుణంగా బడ్జెట్‌రూపం కల్పన, నిధులసమీకరణ, అతిథులకువసతి ఏర్పాట్లు, ఆహ్వానితుల సౌకర్యాల కల్పన, వివిధ దేశాల నుంచి దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్శిటీల నుంచి జాతీయ సంస్థల నుంచి విశ్వవిద్యాలయానికి వచ్చు చరిత్ర కారుల ప్రతినిధుల రవాణా, వసతి, భోజన ఏర్పాట్లు, లోకల్ పర్యాటక ప్రాంతాల సందర్శనపై ప్రత్యేక



దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, విశ్రాంత ఆచార్యులు ఎస్.శ్రీనాథ్, ఆచార్య ఎన్.రామస్వామి, ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, బన్నఐలయ్య, నం సింహాచారి, పి.శ్రీనివాసరావు, ఫైనాన్స్ ఆఫీసర్ టి.రాజయ్య, సహాయ రిజిస్ట్రార్ డా.కోలాశంకర్

## సొంత గూటికి చేరిన గణేష్‌కుంట తండ ఉప సర్పంచ్

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మండలంలోని గణేష్‌కుంట తండ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మునవత్ రమేష్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**పరకాల, ప్రభాతవార్త**



పట్టణంలోని గణపతి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులు పాల్గొని బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మలన పేర్చి సుందరంగా అలంకరించి కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆటను ఉయ్యాల పాటలను చప్పట్లతోసంస్కృతి సంప్రదాయాలతో ఆనందంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వంభర ఎడ్యుకేషనల్ వైస్ చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని ఆయన సూచించారు. తమప్రాంత ప్రాచీన సాంస్కృతిక చరిత్ర ఎంత గొప్పదో ఇటు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సమాజానికి అర్ధమౌతుందని ప్రకృతితో ముడిపడిన పూలను పూజించే కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అద్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనా న్నరు.

# నేటి నుండి దేవీ శరన్నవరాత్రోత్సవాలు

### ఆలయంలో మండపం సిద్దం చేసిన నిర్వాహకులు

### వివిధ రూపాల్లో దర్శనమివ్వనున్న అమ్మవారు

**పరకాల, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని భవాని శంకుమేశ్వర స్వామి ఆలయంలో అదివారం నుండి దసరా శరన్నవత్రులు ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 24 వరకు ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు



నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శరన్న వరాత్రుల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందే వేంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ఆవరణలో కమిటీ సభ్యులతో కలిసి శరన్నవరాత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. 16న అమ్మవారు అన్నపూం ణ్ణదేవిగా, 17న బాలాత్రిపుర సుందరీదేవిగా, 18న అన్నపూర్ణ దేవిగా, 19న త్రిపుర సుందరీ దేవిగా, 20న కాత్యాయనిదేవిగా, 21న సరస్వతి దేవిగా, 22న దుర్గాదేవిగా, 23న మహిషా సురమర్దినిగా, 24న రాజరాజేశ్వరీ దేవి అలం కారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉత్సవాలకు వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కోమళ్లపల్లి నాగభూషణశర్మ, ఈవో వెంకటయ్య, ఆలయ దర్మకర్తలు ఏకు రఘుపతి, కందుకూరి శ్రీధర్, పోచు సుజాతరాజు తదితరులు పాల్గొన్నారు.

# కారు పాడైంది.. షెడ్డుకు పంపించాలి

### బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్

**పరకాల, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ కారు పాడైంది షెడ్డుకు తర్లించాల్సిన సమయం ఆసన్నమైందని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ ఎద్దేవా చేశారు. శుక్రవారం పట్టణంలోని అమరదామంలో ప్రభుత్వ మోసానికి నిరసనగా ఏర్పాటు చేసిన సమావేశానికి కాళీ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ కేసీఆర్ మోసాలు చూస్తే ఎన్ని రోజులు చెప్పినా మనగోస తగ్గదని ఎంతోమందిని మోసం చేసిన ఘునుడు సీఎం అని అన్నారు. తెలంగాణ వచ్చేందుకు మన ప్రాంత ఉద్యమకారులు ఎనో న్న కష్టాలు పడ్డారని వారందరి కృషితో తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత సీఎం కుర్చీపై దళితున్ని కూర్చుండబెడతానని మాయ మాటలు చెప్పి నయా నిజాం కూర్చున్నాడని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో సమీద అయిన శ్రీకాంతాచారి తల్లిని కూడా పట్టించుకోక పోవడం బాధాకరమని అన్నారు. ఈటలను ఓడించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలు చేస్తే తెలంగాణ ప్రజలు ఈటల రాజేందర్‌ను గుండెల్లో పెట్టి పట్టం కట్టారని అన్నారు. పులి జంగల్‌లోనే ఉండాలని పులి బయటకు వస్తే మనతెలంగాణ ప్రజల్ని కర్చి తింటుందని మనందరం గోవు లాంటి బిజెపి పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార య్రక్రమం లో బిజెపి రాష్ట్ర దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి జయంతిలాల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, స్తానిక కౌన్సిలర్లు కోలనుపాకభద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల



విజయ్, కార్యదర్శి పచ్చక శంతన్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, నాగెల్లి రంజిత్, పాలకుర్తి తిరుపతి, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, సీనియర్ నాయకులు దంచనాల సత్యనారాయణ, ఉపసర ్పంచ్ దండు సురేష్, పిట్ల వీరస్వామి, దుబాసివెంకటస్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఉద్యమ ప్రతీక బతుకమ్మ



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యమ ప్రతీక బతుకమ్మ అని కేయూ వీసీ ఆచా ర్య తాటికొండ రమేష్ అన్నా రు. విశ్వవిద్యాలయ మహిళా ఇంజ నీరింగ్ కళాశాల, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్), ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్‌లు ఆచార్య ఎం.సదానందం, ఆచార్యపి.మల్లారెడ్డి, ఆచార్యఎన్.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొని బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందరన, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



తెలంగాణ సాంస్కృతిక సాంప్ర దాయ బతుకమ్మ పండుగ సంబ రాలు శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అత్యంత ప్రతిష్టాత్మకంగా సాంస్కృతిక సాంప్రదాయ బద్దంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగ ముఖ్యమైందని, ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు ఆటపాటలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య మాటా డుతూ ప్రతీ సంవత్సరం కళాశాలలో బతుకమ్మ పండుగ ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బతుకమ్మ పండుగకు ఎంతో ఘన చరిత్ర ఉందని వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్యహనుమంతు తెలిపారు. బతుకమ్మ సంబరాలలో వీసీ ఆచార్య రమేష్, బన్న ఐలయ్య, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆడి పాడారు.

## ఆర్ట్స్ కళాశాల పౌరసంబంధాల వార్షిక నివేదిక విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స కళాశాల 2022-23 విద్యా సంవత్సరం కళాశాల పౌరసం బంధాల విభాగం వివిధ పత్రికల, మీడియా రంగాలలో వస్తున్న వార్తలను కథనాలను నివేదిక రూపంలో తయారుచేసిన వార్షిక నివేదికను కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ శుక్రవారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యాసంవత్సరం కళాశాలకు సంబంధించిన వార్తలు కథనాలు, వ్యాసాలు కళాశాల పౌరసంబంధాల ఆధ్వర్యంలో పత్రికలలో మీడియాలలో వచ్చిన వార్తలను గ్రంథరూపం చేయడం భవిష్యత్ తరాలకు ఎంతగానో బోధపడుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ కళాశాలకు సంబంధించిన ప్రతీ వారనతను వ్యాసాన్ని భద్రపరచడానికి పౌరసంబంధాల విభాగం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. కళాశాల పౌరసంబంధాల అధికారి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ హనుమంతు, సహాయక రిజిస్ట్రార్ సరళాదేవి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు



**నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

తెలుగు సాంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ ఉత్సవాలను శుక్రవారం పట్టణంలోని పలు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను నిరహించారు. మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో చైర్మన్ పాశికంటి రమేష్, ప్రిన్సిపాల్ నవనీతలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంప్రదాయక దుస్తులను ధరించి పాఠశాల ఆవరణలో రంగు రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆట పాటలతో అందరినీ అనందింప జేశారు. అంనతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పాఠశాల చైర్మన్ రమేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతిబింబమని ముఖ్యంగా తెలుగింటి ఆడపడుచులకు ముఖ్యమైన పండుగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు దామోదర్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, కిరణ్, చంద్రమౌళి, మట్యా, శివకృష్ణ, ప్రసాద్, ముస్తాక్ పాల్గొన్నారు.

**విజ్‌డమ్ పాఠశాలలో...**

విజ్‌డమ్ హైస్కూల్లో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీరితో పాటు కరస్పాండెంట్ ఎస్‌డి జహంగీర్, డైరెక్టర్ జావేద్, ప్రిన్సిపల్ నజీయా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ పరికప్రశాంత్, డాక్టర్ భారతీ, ఉజ్వల, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, రాయిడీ కీర్తి రెడ్డి , రామ సహాయం శ్రీదేవి, రుద్ర మల్లీశ్వరి, గంప సునీత, పరిక జ్యోతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, గురిజాల గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, గురిజాల గ్రామాలల్లో శుక్రవారం గడప గడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై పథకాలను ప్రజలకు వివరించిన అనంతరం బానోతు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ యూపీఏ చైర్ పర్సనల్ సోనియా



గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500, 500రూ లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంటకు రూ.500 బోనస్, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు 5 లక్షలు, ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం పథకం ద్వారా, విద్యార్థులకు 5 లక్షలు, విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత పథకం ద్వారా 4వేలు నెలవారి పింఛన్, 10 లక్షలు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమాతో పాటు రైతులకు 2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతి నెల 4 నిరుద్యోగ భృతి పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తప్పక అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో పేదలకు ఇచ్చిన హామీలను మరిచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**-జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శివకోటి యాదవ్**



**నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

గతంలో పేదలకు ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరిచి పోయిందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శివకోటి యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదలకు అందని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, సొంతిల్లు లేక ఇబ్బందులు పడుతూ నర్సంపేట శివారులోని ప్రభుత్వ భూమిలో రేకుల షెడ్లు వేసుకుని దాదాపు 200 మంది పేద కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. కొన్నేళ్లుగా సర్వే నెంబర్ 601/1,111 ప్రభుత్వ భూమిలో నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అందించని అధికార పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వం చొరవ చూపలేదని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా ఈ సమస్యను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. బంగారు తెలంగాణ సాధన దిశలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి తప్ప నిరుపేదలకు చెందడం లేదు. నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు న్యాయం జరిగే విధంగా జనసేన పార్టీ అండగా నిలుస్తుందన్నారు. జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ స్పందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షుడు వంగ మధు, ప్రధాన కార్యదర్శి ఒర్సు రాజేందర్, కార్యవర్గ సభ్యులు అందే రంజిత్, గంగుల రంజిత్, బొబ్బ పృథ్వీరాజ్, గద్ద కిరణ్ ,పోషాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అధికారులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మండల అధికారులు శుక్రవారం పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో అధికారులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగానే తాసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో భారతి, ఎంపీవో శ్రీధర్ రాజ్‌లు చెన్నారావుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రం కావాల్సిన తగిన సదుపాయాలు ఉన్నాయని పరిశీలించారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. అలాగే మండలంలోని మరికొన్ని గ్రామాల్లో పోలింగ్ బూత్లను పరిశీలించడం జరిగిందని వారు పేర్కొన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ నాయక్ తండాలో వైద్య శిబిరం

**నెక్కొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



మండలంలోని వెంకట నాయక్ తండ గ్రామంలో శుక్రవారం వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. తండాలో జ్వరాలు వస్తున్న నేపథ్యంలో అలంకాని పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం కొనసాగించారు. సుమారు 40 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అలాగే జ్వరంతో బాధుపడుతున్న 10 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జ్వరం వచ్చిన అశ్రద్ధ చేయకూడదని వెంటనే ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ఇంకా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందివ్వాలన్నారు. ఈ వైద్య శిబిరంలో పల్లె దవకాన వైద్యురాలు డాక్టర్ సుధా, సూపర్వైజర్ రాజు, పంచాయతీ కార్యదర్శి శైలజ, సిబ్బంది కరుణ, జ్యోతి పాల్గొన్నారు.




## పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

**నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని ఎఐకెఎంఎస్ డివిజన్ కార్యదర్శి అధ్యక్షులు జక్కుల తిరుపతి, గట్టి కృష్ణ అన్నారు. నర్సంపేటలోని ఆర్డీవోకి ఏఐకెఎంఎస్ నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కాలం జనవరిలో కురిసిన అకాల వర్షాల బారిన నర్సంపేట డివిజన్లో వివిధ మండలాల్లో వేల ఎకరాల వరి మొక్కజొన్న పత్తి మిర్చి పంటలు భారీ వర్షాల బారినపడి పాడైపోవడం జరిగిందన్నారు. ఇలా సాగు చేసి పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు నష్టపోవడం బాధాకరమని వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పంటలను పరిశీలించి ఎకరాకు 10వేల చొప్పున నష్టపరిహారాన్ని ప్రకటించి పోవడం జరిగింది. వాటికి సంబంధించిన నష్టపరిహారం రైతులకు చెక్కులు అందక పోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. ఇప్పటికైనా నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం చెక్కులు అందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉద్యమాలు ఉదృతం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ డివిజన్ నాయకులు సాంబయ్య, మల్లన్న, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం నీతి నిజాయితీ విలువలకై పోరాటం

**నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



నీతి నిజాయితీ విలువలకై ప్రజాస్వామ్య పరిరక్షణకు సామాజిక నాయ్య సాధనకై ఎంసిపిఐ(యు) నిరంతరం పోరాడుతున్నదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. శుక్రవారం ఎంసిపిఐయు జిల్లా కమిటీ సమావేశం ఎల్లబోయిన రాజు అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన గాదగోని రవి మాట్లాడుతూ ఎన్నో ఆశలు ఆశయాలతో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలను అవినీతి అవకాశవాద రాజకీయాలుగా మార్చి ప్రలోభ పెట్టి ఓట్లు సీట్లు అధికారం సంపాదించడానికి పాలకులు ప్రయత్నం చేస్తున్నారని గత ఎన్నికల హామీలను తుంగలో తొక్కి కొత్త పథకాల పేరుతో ప్రజలను ఆకర్షించడానికి వస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో నీతి నిజాయితీ విలువలకై ప్రజాస్వామ్య పరిరక్షణకు సామాజిక న్యాయ సాధనకై ఎంసిపిఐయు అభ్యర్థులను గెలిపించాలని తద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని ఆ దిశలో కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో నర్సంపేట అభ్యర్థి పెద్దారపు రమేష్, పరకాల వరంగల్ దూర్పు అభ్యర్థులు గోనె కుమారస్వామి, సుంచు జగదీశ్వర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, మహ్మద్ రాజా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు సింగతి మల్లిఖార్జున్, కేశెట్టి సదానందం, ఐతం నాగేష్, దామ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి స్థలంలో ఉత్సవాలు జరుపవద్దు

**దుగ్గొండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



ఆర్‌టిసి స్థలంలో ఎలాంటి ఉత్సవాలు సమావేశాలు జరుపవద్దు అని నర్సంపేట డీఎం ప్రసన్న లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆర్‌టిసి స్థలంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్‌టిసి స్థలంలో సభలు సమావేశాలు నిర్వహించవద్దన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరెట్టి, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్సీ తాతా మధు

**తెల్లం గెలుపుకి కృషిచేయండి**
**కాంగ్రెస్‌తో ఒరిగింది ఏం లేదు**
**ఈసారి బారాసా గెలుపు తథ్యం**
**ఇతరపార్టీల నుండి పలువురి చేరిక**



వెంకటాపురం(నూగూరు), అక్టోబర్13, ప్రభాత వార్త: బిఆర్ఎస్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం నాడు మండల కేంద్రంలోని సీనియర్ నాయకులు గోదవర్తి నర్సింహమూర్తి నివాసం వద్ద నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖమ్మం ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి తాత మధు, బిఆర్ఎస్ అభ్యర్ది తెల్లం వెంకట్రావు హాజరైయ్యారు ఈసందర్భంగా కార్యకర్తలతో మాట్లాడారు స్దానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు మండలంలో నెలకోన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా అని దానికోసం నియోజకవర్గంలో ప్రతికార్యకర్త శక్తివంచన లేకుండా కృషిచేయాలని సూచించారు. సూరవీడు, కోండాపురం, బోదాపురం , ఆలుబాక, పాత్రాపురం, మంగవాయి, మూకునూరుపాలెం నుండి ఇతర పార్టీలనుండి బిఆర్ఎస్‌లో చేరిన వారికి అభ్యర్ది తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాత మధులు వారికి పార్టీ కండువా కప్పి అహ్వానించారుఅనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నియోకవర్గం అభివృద్ది చెందాలంటే బిఆర్ఎస్ అభ్యర్దిని గెలిపించకోవాలని కేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ది సాద్యం అని కాంగ్రెస్ నాయకులు చెప్పె మాయమాటలు నమ్మి మోసపోవద్దు అని తెలంగాణలో కేసిఆర్ అందించే సంక్షేమఫలాలు ప్రతి ఇంటికి చేరాయి అని దానిని అలోచించి వచ్చే ఎన్నికల్లో తమ ఓటుతో బిఆర్ఎస్‌ని అధికారంలోకి తీసుకురావాలని ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన భాదలను కేసిఆర్ ప్రభుత్వం రెండుసార్ల అధికారంతోనే ప్రజలకు దూరం చేసిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు.

**పలు పార్టీల నుండి భారీగా చేరికలు:**
అభ్యర్ది తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సి తాత మధు పర్యటనలో భాగంగా వారి సమక్షంలో పలు పార్టీల నుండి భారీగా చేరారు ముఖ్యంగా పాత్రాపురం, ఉప్పేడువీరాపురం, సూరవీడు, బోధ పురం గ్రామపంచాయతీల నుండి చేరికలు ఎక్కువగా ఉన్నాయి బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ది సాద్యం అని గ్రహించి ఈరోజు పార్టీలకి అతీతంగా చేరడం జరిగింది అని నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్ది గెలుపుకి కృసిచేస్తాం అని వారు అన్నారు.

**పర్యటనకి దూరంగా మండల నాయకత్వం:**
సిఎం కేసిఆర్ అభ్యర్దులని ప్రకటించిన తరువాత తోలిసారి మండలంలో పర్యటనకి వచ్చిన నియోజకవర్గ అభ్యర్ది తెల్లం వెంకట్రావు, నియోజకవర్గ ఇంచార్జ్ తాత మధు పర్యటనకి మండల బిఆర్ఎస్ నాయకత్వం దూరంగా ఉండడం చర్చనీయాసంగా మారింది. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోదవర్తి నర్సింహమూర్తి, అన్నెం సత్యాలు, అరికెల తిరుపతిరావు, తాండ్ర రమణ, గూడపాటి శ్రీనివాస్, చెరుకూరి సతీష్, నవాబ్, నక్క ప్రసాద్, చిడెం రవికుమార్, ముడుంబా శ్రీనివాస్, చింతల శ్రీను, గెడ్డం వివేక్, అలోకం నరేష్, దేవరకోండ ధనలక్ష్మి, పరుచూరి రవి, శ్రీనివాస్‌రెడ్డి, చిట్టెం రవి, తదితరులు పాల్గోన్నారు.

# ములుగులో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఇంటింటా ప్రచారం

**నాగజ్యోతికి జన నీరాజనాలు**
**కేసిఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి**
**హారతులిచ్చి,బ్రతుకమ్మ పాటలతో మద్ధతు**
**ములుగు అభివృద్ధిని చూసి ఓటు వేయండి**
**ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**

**ములుగు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రేమ్ నగర్‌తో పాటు ములుగు పట్టణ కేంద్రంలో శుక్రవారం ప్రచారం చేపట్టారు. మొదట గట్టమ్మ దేవాలయం వద్ద టిఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రేమ్ నగర్, ములుగు పట్టణ కేంద్రంలోని గొల్లవాడ, వీవర్స్ కాలనీలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారానికి వచ్చిన ఆమెకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. బడే నాగజ్యోతికి యువకుల డప్పు చప్పుళ్లతో, మహిళలు మంగళ హారతులిచ్చి, స్వాగతం పలికి, బ్రతుకమ్మ పాటలు పాడి తమ మద్ధతు తెలిపారు. ప్రతి ఒక్కరిని మందలిస్తూ వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకొని వారికి నేనునా న్నని భరోసా ఇవ్వడంతో మహిళలు, యువకుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. పట్టణంలోని ఇస్త్రీ దుకాణంలో బట్టలు ఇస్త్రీ చేసి, వృద్ధులను, వికలాంగులతో మాట్లాడారు. ములుగులోని మజీదులో ప్రార్థనలు చేసి, ముస్లిం మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కేసిఆర్ సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలని, తన గెలుపుకు అవే పునాది రాళ్లని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి



చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్, రమేష్ రెడ్డి, వేల్పూరి సత్యనారాయణ, వేములపల్లి బిక్షపతి, వెంకటేష్, ఎంపీటీసీ జన్నారపు శ్రీనివాస్, రాణా ప్రతాప్, నూనావత్ మహేష్, శీలం మధు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి**
**ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి**

**ములుగు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల దొడ్ల, కొత్తూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి పార్టీలో చేరేందుకు వచ్చిన మాదవి సమ్మయ్య, శ్యాముల సంబు, పూనెం సమ్మయ్య, సబ్కా భరత్, సోయం మహేష్, మోడియం సోమయ్య, తాటి నారాయణలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ కేసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ లో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు దొడ్ల, కొత్తూరు యూత్ అధ్యక్షులు భూక్య రాజేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా రమేష్

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం బీఆర్ఎస్‌పార్టీ మండల యూత్ అధ్యక్షులు పర్వతాల రమేష్‌ను నియమించినట్లు బీఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్ శుక్రవారం జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సంద్బంగా రమేష్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన యూత్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు (లక్ష్మణ్‌బాబు) మరియు జెడ్పి చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో బడే నాగ జ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ప్రిన్సిపల్‌ను సన్మానించిన ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా విధులలో చేరిన ప్రిన్సిపల్ డా. జె. చిన్నాను ఏటూర్‌నాగారం ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు గార రమేష్ శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యమ్రంలో డా. రవీంధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# ది గ్రేట్ సింగర్


**అవార్డుల అధికారి గౌస్ హైదర్**
**గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుతో పాటు**
**వందల సంఖ్యలో అవార్డుల పంట**



**ములుగు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
అతనొక జిల్లాస్థాయి అధికారి.., రైతుల సంక్షేమం అతని లక్ష్యం.., జిల్లా వ్యవసాయాధికారిగానే కాకుండా, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి గాయకుడిగా పేరొందాడు.., అతడే ములుగు జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్.., ఈ వారం అతనిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. వివరాలలోకి వెళితే, ఉద్యోగరీత్యా ములుగు జిల్లా వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న గౌస్ హైదర్, ప్రవృత్తి రీత్యా మంచి గాయకుడిగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరుతెచ్చుకు న్నాడు. అతడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు పొందడమే గాక వందలాది అవార్డులతో ఆయన సత్కరించబడ్డాడు. కరోకే సంగీత కళాకారుడైన గౌస్ హైదర్ గత 31 ఏళ్లుగా ఆ రంగంలో రాణిస్తున్నారు. అతడి ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా ఎక్స్‌లెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును మాజీ క్రికెట్ సునిల్ గవాస్కర్ చేతుల మీదుగా గౌస్ హైదర్‌కు అందజేసి ఘనంగా సత్కరించారు. అవార్డు అందుకున్న జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్‌కు ములుగు జిల్లాలోని పలువురు అభినందనలు తెలిపారు.

# కాంగ్రేస్ అధికారంలోకి రాగానే శాశ్వత అభివృద్ధి

**ఇంటింటికి ఆరు గ్యారంటీ స్కీములు**
**ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే శాశ్వత అభివృద్ధి చేపడతామని ఆ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. జంగాలపల్లిలో ఫంక్షన్ హాలులో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజల కష్ట సుఖాల్లో ఉన్నది నేనని, ప్రజలే నా కుటుంబమని ఆమె అన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ స్కీములైన ఉచిత విద్యుత్, 2 లక్షల రుణమాఫీ, రైతులకు రూ. 15 వేలు, ప్రతి మహిళకు రూ. 2500లు, పింఛన్ రూ. 4 వేలు, పేద విద్యార్థులకు ఉన్నత చదువుకు 5 లక్షలు, 10 లక్షల ఉచిత వైద్యం, 250 గజాల ఇంటి స్థలం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళిరెడ్డి, టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, జడ్పీటీసీ కరం చంద్ గాంధీ, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, నాయకులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన బొక్క సత్తిరెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న పాల్గొన్నారు.

# ఆపదలో మేము సైతం అంటూ ఇఎన్ఆర్ బ్లడ్ డోనర్స్

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
ఆపదలో మేము సైతం అంటూ సేవలందిస్తూ ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ పలువురి ప్రశంసలు పొందుతున్నారు. మండలంలోని శివాపూర్ గ్రామానికి చెందిన నల్లతీగల రమేష్ కుమార్తె హరిప్రియ గత కొన్ని రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ హన్మకొండలోని చిల్డ్రన్స్ కేర్ హాస్పిటల్ చికిత్స పొందుతుంది. బ్లడ్ డోనర్స్ దాతల సహాయంతో రూ.40 వేలు సమకూర్చారు. ఇట్టి రూ.40వేలను శివాపూర్ సర్పంచ్ వంక దేవేందర్ హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారిని పరామర్శించి శుక్రవారం అందజేశారు. ఈకార్యక్రమంలో సయ్యద్ వాహిద్, బండపల్లి సంతోష్, విజయ్ భాస్కర్, తడక సుమన్, అజారుద్దీన్, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక దృక్పథం కలిగిన వారే దేశ భక్తులు

- మోడీ, కెసిఆర్ మాటల గారడీలకు మోసపోవద్దు

**మహబూబాబాద్: ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో కుల మతాలకతీతంగా, సమాజం పట్ల భాధ్యతాయుతమైన ఆలోచనలతో ప్రజాస్వామిక దృక్పథం కలిగిన పౌరులే నిజమైన దేశ భక్తులని హైకోర్టు విశ్రాంత జడ్జి చంద్రకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో పివైఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర ఎనిమిదవ మహాసభల్లో భాగంగా నిర్వహించిన ప్రతినిధుల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధికి, నూతన భారతదేశ నిర్మాణానికి విద్యార్థి, యువత శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించే ఆలోచనలు కలిగి ఉండటం చాలా కీలకమన్నారు. దేశంలో ఒక్క రైల్వే రంగంలోనే 2.74 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వివిధ రంగాల వారీగా 60 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి భర్తీకి దేశంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాలు ప్రయత్నించకుండా విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. దేశాభివృద్ధిలో విద్యారంగమే కీలకమని, అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యకు 25 శాతం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే మన దేశంలో బిజెపి ప్రభుత్వం 4 శాతం, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం 6.5 శాతం నిధులు మాత్రమే కేటాయింపులు చేయడం దుర్మార్గమని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు విద్యార్థులను శాస్త్ర, సాంకేతిక రంగాలవైపు ప్రోత్సహిస్తుంటే మన దేశంలో మాత్రం యువతను కులం, మతం, సనాతన ధర్మం అంటు యువతను తిరోగమనం వైపు నడిపిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలకులు ప్రజలకిచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి ఇప్పుడు కొత్త హామీలతో ప్రజలను మోసం చేస్తూ మళ్లీ అధికారపీఠం ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వీరి మోసపూరిత మాటలకు యువత బలి కావద్దని అన్నారు. మోడీ, కెసిఆర్‌లకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సమాజ మార్పు కొరకు జరిగే ప్రజా పోరాటాల్లో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. దళిత, గిరిజన, ఆదివాసీ అట్టడుగు ప్రజల సంక్షేమం కొరకు జరిగే ప్రజాపోరాటాల్లో యువత భాగస్వాములు కావాలన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కొరకు ప్రగతిశీల యువకులు పెద్దెత్తున ఉద్యమించాలన్నారు. ప్రతినిధుల సభ ప్రారంభానికి ముందు పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కే కాశీనాథ్ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ప్రదీప్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతినిధుల సభ అమరవీరుల ఆత్మశాంతికి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. మహాసభల్లో అరుణ్ అరుణోదయ కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఆకట్టుకున్నాయి. సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రాజ్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్‌లు ఈ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు ఎన్‌వి రాకేష్, వాంకుడోతు అజయ్, పైండ్ల యాకయ్య, కందాలరంగయ్య, ఇరుగు అనిల్, కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, వెంకటేశ్వర్లు, ఉమ్మగాని సత్యం, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక చిహ్నం బతుకమ్మ పండుగ

- తొమ్మిదిరోజుల పాటు అంబరాన్నంటనున్న సంబరాలు



**మహబూబాబాద్, అక్టోబర్13, ప్రభాతవార్త:** తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగని ఇది తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగ నిలిచేది బతుకమ్మ పండుగ. ఆడపడుచులంతా సంబరాలు జరుపుకునే వేడుక. బందాలను, అనుబందాలను గుర్తుచేస్తూ ప్రకృతిని ఆరాదిస్తూ తెలంగాణ సాంస్కృతి వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ఇదోక పూల పండుగ. రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ మద్యలో గౌరమను ప్రతిష్టించి మహిళలందరు మెట్టినింటి నుండి పుట్టింటికి వచ్చి చిన్ననాటి స్నేహితులు, బందువులతో కలసి వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒకరిని ఒకరు పలకరించుకుంటూ అప్యాయంగా వేడుకలను జరుపుకుంటారు. బతుకమ్మకు ఉపయోగించే పూలకు కూడి విశేషం ఉంది. ఔషద గుణాలు ఉన్న పూలను బతుకమ్మలో పెర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి, కట్ల, సంపెంగ, మొల్ల, సీత జడలు, రుద్రాక్ష, పోకబంతి, మల్లె, మందార, పారిజాతాలు, కమలాలు, తామర, గుమ్మడి, గులాబి పూలతో చక్కగా బతుకమ్మను పేర్చి ఆటపాటతో సంబరాలు జరుపుకుంటున్నారు. మహిళలు చక్కగా ముస్తాబై అత్యంత భక్తిశ్రద్ధలతో చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా ఆటపాటలు ఆడి బతుమ్మలను పలు ఆలయాలు, చెరువుల్లో నిమజ్జనం చేసి, తమ వెంట తెచ్చుకున్న సద్దలడ్డు, ఇతర ప్రసాదాలు ఒకరికి ఒకరు పంచుకొని తమ భక్తిని చాటుకుంటారు.

# బల్దియా కమినర్‌కు వినతి పత్రం అందజేత

- కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి



**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 13, ప్రభాత వార్త :** వరంగల్ నగరంలోని కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ కమిషనర్ షేక్ రిజ్వానా పాషాను మర్యాద పూర్వకంగా కలిసి బతుకమ్మ, దసరా పండుగలకు కావల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్‌కు మెమోరాండం ఇచ్చారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ బతుకమ్మ దసరా ఉత్సవాలకు కావల్సిన తాగునీటి సదుపాయం, లైటింగ్, శానిటేషన్‌కు పూర్తి ఏర్పాట్లు చేయిస్తామని వారికి తెలిపారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, దసరా ఉత్సవ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, దసరా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బాంబుల కుమార్, ఆర్టిఏ మెంబర్ గోరంటల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాశ్ కొలారియా, దుబ్బ శ్రీనివాస్, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, సిద్దోజు శ్రీనివాస్, గణిపాక సుధాకర్, మార్త అంజనేయులు, కోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలపై కలెక్టర్ సమావేశం



**మహబూబాబాద్, అక్టోబర్13, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నియమావళిలో ఎక్స్‌పెండెచర్ మానిటరింగ్ అధికారులు పాటించాల్సిన నియమాలపై ఎలక్షన్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి సమావేశం శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏ రోజు సీజ్ చేసిన డబ్బులను ఆ రోజు ఉదయం సమయంలో అయితే కలెక్టరేట్‌లో, రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్లాలని తర్వాత స్ట్రాంగ్‌రూంలో పెట్టాలని దానికి ఒక డిప్యూటి తహశీల్దారు పర్యవేక్షణ ఉండాలన్నారు. జప్తు చేసిన నగదు తగిన ఆధారాలు చూపని దానిని బ్యాంకులో భద్రపరుచాలని, సీజ్ చేసిన డబ్బులకు సీల్ వేయాలన్నారు. స్టీల్ బాక్సులలో మాత్రమే నగదును పెట్టాలన్నారు. ప్రతి పనిని కచ్చితంగా కెమెరాల బందించాలన్నారు. నోడల్ అధికారులుగా ఆర్‌వోలు వీటి పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతిరోజు నివేదికలు ఆర్‌వోకు పంపాలని, వీడియోను అకౌంటింగ్ టీంకు పంపాలన్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున ప్రతి రాజకీయ పార్టీల కదలికలను, సమావేశాలను వీడియోగ్రఫీ చేయాలని ఎఫ్ఎస్‌టిలను పంపి వాటిపై నిఘా ఉంచాలన్నారు. విజిల్‌లో ఏదైనా కంప్లైంట్ వస్తే ఎఫ్ఎస్‌టి బృందాలు ఖచ్చితంగా షెడ్యూల్ నిర్ణయించుకొని త్వరగా పని పూర్తిచేయాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో అధికారులు ఎన్నికలలో నిర్వర్తించాల్సిన విధులలో అలసత్వం వహించరాదని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి సత్యనారాయణ, ఎన్నికల ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, విజిలెన్స్ టీం అధికారులు, అకౌంటింగ్ టీం అధికారులు, సోషల్‌మీడియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ తూర్పు నాయి బ్రాహ్మణులు

**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 13, ప్రభాత వార్త:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులతో పాటు 18 సంఘాల వారికి ఇటీవల మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయిస్తూ సభావేదికగా ప్రకటించిన విషయం విధితమే. అందులో భాగంగా తమ అభివృద్ధికి 300 గజాల స్థలం కేటాయించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను వరంగల్‌తూర్పు నియోజకవర్గం నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు ఎలకంటి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో శివనగర్‌లోని మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాలను ఆదుకునే నాయకుడు కేసిఆర్ అని తెంగాణ రాకముందు పరిస్థితులు ఎట్లా ఉండే అనేది అందరూ కళ్లతోనే చూశారని కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించి యావత్ ప్రజానీకం సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అంచెలంచెలుగా అన్ని వర్గాలకు తోడ్పాటు అందిస్తూనే తాను నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచానని కుల, మత బేధాలు లేకుండా సబ్బండ వర్గాలను ఒకటి చేసి అన్ని విధాలుగా అండగా నిలిచామన్నారు. అందరూ ఐక్యమత్యంతోనే మరోమారు తనకు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటువేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నాయిబ్రాహ్మణ పెద్దలు, ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రయివేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు



**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 13, ప్రభాత వార్త :** వరంగల్ మహానగరంలోని 22, 42వ డివిజన్‌లోని దేశాయిపేట రోడ్డు కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్, రంగసాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు కల్యాణ్‌రామ్, పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో చక్కగా అలంకరించుకుని తీరొకనక పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం వాటి అన్నింటిని ఒకచోట చేర్చి వాటి చుట్టూ చేరి ఆట పాటలతో ఆడిపాడి కోలాటాలు, నృత్యాలతో అలరింపచేశారు. బతుకమ్మ వేడుకలు అందరిని ఆడుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పవిత్రంగా ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ ఆస్తిత్వానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు, విద్యార్థులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాస్పాడెంట్ పంచకం నర్సయ్య, పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 13, ప్రభాత వార్త :** ఓరగల్లు ప్రజల ఇలవేల్పు ఆరాధ్య దైవం అయిన శ్రీ భద్రకాళి దేవాలయంలో శర్ననవరారతి మహోత్సవాల పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ శేషు భారతి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భద్రకాళి దేవీ శరన్నవరాత్రి మహోతనసవాలు ఈనెల 15 నుంచి 24 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, అందరి సహకారంతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఈఓ శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి చేతుల మీదుగా శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యా మనుగడకు ఓటే ఆయుధం

## వరంగల్ జిల్లా స్వీప్ ఐకాన్ చందా విజయ్ కుమార్



**వరంగల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

ఏవివి డిగ్రీ కళాశాల స్వీప్ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని స్థానిక ఏవివి డిగ్రీ కళాశాలలో నిర్వహించాడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా స్వీప్ ఐకాన్ డాక్టర్ చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఓటర్లు నీతి, నిజాయితీ, నిస్వార్థము, సేవాగుణము గల వారిని ఎన్నుకోవడం ద్వారా సపరిపాలన సాధ్యమవుతుందని తద్వారా ప్రజాస్వామ్యం, దేశము అభివృద్ధి చెందుతుందని, రాబోయే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభావాలకు లొంగకుండా మంచి వ్యక్తిని ఎన్నుకొని ప్రజాస్వామ్యం ని కాపాడి దేశ అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు. అలాగే స్వీప్ నోడల్ అధికారి నరసింహామూర్తి మాట్లాడుతూ ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొని మంచి వ్యక్తికి ఓటేయాలని అందులో ముఖ్యంగా యువత ఓటు ద్వారా తమ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.భుజంధర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, భవాని కళాశాల అంబాసిడర్ కోమాకుల జయజ్ఞ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

**ఖిలా వరంగల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

ఖిలా వరంగల్ మండలం 42వ డివిజన్ రంగశాయిపేట లోని అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలు, కోలాటాలు, నృత్యాలతో అలరింప చేశారు. ఈ వేడుకల లో పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ ప్రకృతిని పవిత్రంగా ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ అస్తిత్వానికి నిదర్శనం బతుకమ్మ అని అన్నారు. పువ్వుల్ని పూజించడం ఈ పండుగ గొప్పతనం అని భక్తి శ్రద్ధలతో తెలంగాణ ఆడపడుచులు ఈ పండుగను ప్రత్యేకంగా జరుపుకొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ తనిఖీల్లో ముగ్గురు గంజాయి స్మగ్లర్లు అరెస్టు



**వరంగల్ క్రైం అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

రెండు వేర్వేరు సంఘటనల్లో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడతున్న రెండు ముఠాల్లో ముగ్గురు సభ్యులను ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ పోలీసులు అరెస్టు చేసారు. వీరిని నుండి సూమారు పది లక్షల విలువ గల 50కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో ఒడిషా రాష్ట్రానికి చెందిన జన్కర్ మెహెర్ (24), మోహన్ చలన్ (33), జ్యోతి ప్రకాశ్ దలాయి(34), లు ఉన్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు పట్టుబడిన రెండు ముఠాలకు చెందిన సభ్యులు గంజాయిని రైలు ద్వారా అక్రమ రవాణా చేసేందుకు సిద్ధపడ్డారు. ఈ రెండు ముఠా సభ్యులు ఆంధ్ర, ఒడిషా సరిహద్దులోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో తక్కువ ధరకు గంజాయిని కోనుగోలు చేసేవారు. కోనుగోలు చేసిన గంజాయిని ఎక్కువ ధరకు, హైదరాబాద్, మధ్య ప్రదేశ్ మహరాష్ట్రల్లో అమ్మేందుకు సిద్ధపడి. నిందితులు రెండు వేర్వేరు రైళ్ళల్లో ఇతర రాష్ట్రాలకు మయలుదేరారు. వీరికి వీరు ప్రయాణించే మార్గాల్లో పోలీసులు తనీఖీలు నిర్వహిస్తున్నట్లుగా సమాచారం రావడంతో నిందితుల్లో వారి వద్ద వున్న గంజాయిని వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో విక్రయించాలని మరో స్మగ్లర్ జ్యోతి ప్రకాశ్ పోలీసులకు అనుమానం రాకుండా వుండేదుకు వరంగల్ లో దిగి రైల్వే స్టేషన్ ముందుగావుండా, మిగితా ఇద్దరు నిందితులు శివనగర్ ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుచుండగా తనీఖీలు నిర్వహిస్తున్న ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ పోలీసులు తనీఖీలు నిర్వహిస్తుండగా నిందితుల నుండి 33కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోని వారిని తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ తరలించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన వరంగల్ ఏసిపి బోనాల కిషన్, ఇంతేజర్ ఇన్స్పెక్టర్ మున్క శ్రీనివాస్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ టి.సురేష్, ఎస్.ఐలు సాయి ప్రసన్న కుమార్, వెంకన్న, హెడ్ కానిస్టేబుల్, రవీందర్ రెడ్డి, శివకృష్ణ, ఉపేందర్ తదితరులని అభినందించారు.

# అర్ధరాత్రి వాహనాల తనిఖీలు

**భీమదేవరపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

మండల పరిధిలో అర్ధరాత్రి వరకు మండల అధికారులు వాహనాల తనిఖీ చేశారు. ముల్కనూర్ బస్టాండ్ కొత్తకొండ దేవస్థానం వద్ద వాహనాల తనిఖీ ఎంపిడిఓ ఎల్ భాస్కర్ తో పాటు అధికార బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎన్పైసాయి బాబు మండల మరో అధికారి రాజా మల్లారెడ్డి పోలీస్ సిబ్బంది మండల ప్రజా పరిషత్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కూలీ రేట్లు పెంచాలి

**కేసముద్రం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లను కూడా పెంచాలని ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి శివారపు శ్రీధర్, మండల అధ్యక్షుడు మిట్టగడుపుల వెంకన్న డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం మార్కెట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వారు అందజేసారు. అనంతరం మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈనెల 30 తో కూలీ రేట్ల ఒప్పంద గడువు ముగుస్తున్నందున కూలీ రేట్లకు సంబంధించి నూతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేసారు. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోతున్నదని, దాని వల్ల వేతనాలు సరిపోక కార్మికుల కుటుంబాలు పలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. పాత కూలీరేట్ల ఒప్పంద గుడువు ముగుస్తున్నందున కొత్త ఒప్పంద రేట్ల కొరకు మార్కెట్ పాలకవర్గం ముందుకు రావాలని, కార్మికులతో చర్చించి వారు కోరిన రైట్లకు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి యూనియన్, మిల్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బండి రాజు, ఉపాధ్యక్షులు జిలుకర బాబు, యాకుబ్‌పాషా, జాటోతు మంజుల, తార, హేమ, నీల, సూర్య, జోగేందర్, నాగు, శ్రీను, సురేష్, సూరయ్య, కృష్ణ పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ ను కూకటి వేళ్ళతో పెకిలించాలి

## కేంద్ర సహకార శాఖ మంత్రివర్యులు బి.ఎల్ వర్మ



**హసన్‌పర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

వర్ధన్నపేట నియోజకవర్గం హసన్పర్తి 66వ డివిజన్ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ యువమోర్చ పార్లమెంట్ ప్రవాస్ యోజన యువమోర్చా సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సహాయక మంత్రివర్యులు బిఎల్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెపిలో యువకులు దేశ రక్షకులని యువ మోర్చ కార్యకర్తలే రేపటి నాయకులని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలహీనపడిందని ఉత్తరప్రదేశ్ లో కాంగ్రెస్ ఉనికే లేదని కాంగ్రెస్ హయాంలో పన్నెండు లక్షల కోట్ల అవినీతిలో మంత్రులు జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయమని కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంతో నిరుపేదలకు ప్రయోజనం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, హామీలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు, కొండేటి శ్రీధర్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, మాజి శాసన సభ్యులు రాజేశ్వరరావు, నాగరకర్నూల్ పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీటూరి అశోక్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ప్రభారీ మురళీధర్ గౌడ్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఉమారాణి, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఎస్సి మోర్చా అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, కో కన్వీనర్ అల్లం నాగరాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, యువ మోర్చ అధ్యక్షులు తీగల భారత్ గౌడ్, మండల డివిజన్ అధ్యక్షులు యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

**హసన్‌పర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్‌పర్తి మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలోని ఉపాధ్యయునిలో విద్యార్థినిలు పట్టు వస్త్రాలను ధరించుకొని. పండుగ వాతావరణంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజిస్తూ జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ ఆడపడుచులకు మాత్రమే దక్కిన గొప్ప పండుగ బతుకమ్మ పండుగని కొనియాడారు. అనంతరం పాఠశాల తెలుగు ఉపాధ్యాయినిరాలు విజయ రాణి బతుకమ్మ పండుగ యొక్క పూర్వపరాలను విద్యార్థులకు వివకించాకె. సుమారు రెండు గంటల పాటు విద్యార్థులకు బతుకమ్మ ఆటపాటలతో కేరింతల కోడుతూ నృత్యాలు చేస్తూ కోలాటాలతో పాటలు పాడారు. అనంతరము రావణాసుర వద కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులంతా బాణసంచాలతో నిర్వహించి గ్రామంలో ముందుగానే రావణాసుర వధ జోసెఫ్ తీసుకువచ్చారు. ఈ వేడుకల్లో పాఠశాల యజమాన్యం కల్పనా రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, సదానందం, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిరండ్రులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# ఈ ప్రాంత అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తా

## -బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*బచ్చన్నపేట, అక్టోబరు 13 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట ప్రాంత అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేఅభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్‌హాల్‌లో మండల ముఖ్యకార్యకర్తల సన్నాహక సమావేశం శుక్రవారం రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ, జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బోడకుంటి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర నాయకులు జల్లిసిద్దయ్య, స్థానిక సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పల్లా మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామంలోని ప్రతీ ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై నివేదిక అందచేసినట్లయితే సీఎం కేసీఆర్‌తోనేరుగా మాట్లాడి సరిపడా నిధులు మంజూరు చేయించేందుకు కృషిచేస్తానని ఈసందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మండల ప్రజలు మార్కెట్ కమిటీ యార్డు కావాలని కోరుతున్న విషయాన్ని ఈనెల16న జరిగే సీఎం సభలో కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లుతామన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించే ందుకు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య, రైతుబంధు మండల అధ్యక్షులు చల్లాశ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నరేందర్, కోఆప్షన్ సభ్యుడు ఎండి.షబ్బీర్, నాయకులు వేముల బాలరాజు, గుర్రపు బాలరాజు, కొండి వెంకట్‌రెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌టీసీ ప్రయాణీకులకు నగదు బహుమతులు

*జనగామ టౌన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :*

దసరా పండుగ నేపథ్యంలో ఆర్‌టీసీ బస్సులో ప్రయాణించిన వారికి ప్రత్యేక నగదు బహుమతులు అందచేయనున్నట్లు జనగామ ఆర్‌టీసీ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెలలో 21, 22, 23, 28, 29, 30వ తేదీలల్లో ప్రయాణించిన వారిలో 110మంది ప్రయాణీకులకు లక్కీడ్రా ద్వారా ఎంపికచేసి రూ.11లక్షల నగదు బహుమతులు అందచేయనున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ రీజియన్ పరిధిలో ఐదుమంది మహిళలు, ఐదుమంది పురుషులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.9,900 చొప్పున బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. బస్సు దిగిన తరువాత ప్రయాణీకులు టికెట్ వెనుకవైపు మీయొక్క ఆధార్‌కార్డు ప్రకారం పేరు, చిరునామా, ఫోన్‌నంబర్ రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సులో వేయగలరని సూచించారు. కాగా, ఈ బహుమతులను ఎండి.సజ్జన్నార్ చేతుల మీదుగా అందచేస్తారని మేనేజర్ తెలియచేశారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

*జనగామ, అక్టోబరు 13 ప్రభాతవార్త :*



జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జనగామ జిల్లానుంచి సునిత్ ఎన్నికైనట్లు జనగామ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది వెంకటనారాయణ, గంగిశెట్టి మనోజ్‌కుమార్ తెలిపారు. ఈనెల 15నుంచి 17వరకు హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో జరగనున్న సౌత్‌జోన్ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 2023పోటీలలో జిల్లాకు చెందిన షాట్‌పుట్ క్రీడాకారుడు సునీత్ ఎన్నికైనట్లు తెలిపారు. సునిత్ ఎన్నికపట్ల అథ్లెటిక్స కోచ్ రంజిత్‌ను అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి ఆవుల అశోక్, సభ్యులు చంద్రశేఖర్, కిరణ్, సుధారాణి, రాజు,సురేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

## మంత్రి దయాకర్‌రావు గెలుపుకోసం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

*కొడకండ్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ షన్నా శుక్రవారం అన్నారం షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మంత్రి దయాకర్‌రావు రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలువాలని పూజలు చేసినట్లు తెలిపారు. దయన్నను కలిసి ప్రసాదం అందచేశాడు. అనంతరం ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలువాలని అల్లాను కోరాను అన్నారు.



## అంగరంగ వైభవంగా బాలయేసు విద్యార్థుల బతుకమ్మ వేడుకలు

*దేవరుప్పుల, అక్టోబరు 13 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన బాలయేసు పాఠశాలకు చెందిన విద్యార్థులు కరస్పాండెంట్ జేసురాజ్ ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు జరిపారు. ఈసందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆడపిల్లలు నృత్యాలు, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్న బాలయేసు విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని యాజమాన్యం ఆకాంక్షించారు. అందరికి ముందస్తుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఖాజా, వమేష్, మదన్‌మోహన్, అనిత, సరిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌లో చేరికలు

*కొడకండ్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త :*



మండలంలోని రామవరం గ్రామానికిచెందిన బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిసమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకొరకు ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. అధికార పార్టీ మళ్లీ అధికారంకోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసినా భయపడవద్దని, మీకు అండగా మేము నేను ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జిలు ప్రసాద్‌రెడ్డి, వనం మోహన్, రామవరం గ్రామశాఖ అధ్యక్షులు నక్క సారయ్య, మండల వైస్‌ప్రెసిడెంట్ బొమ్మరబోయిన మహేష్, గ్రామ వార్డుసభ్యులు మహేందర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

### - బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*తరిగొప్పుల, అక్టోబరు 13 ప్రభాతవార్త :*



ఈనెల 16న జనగామలో జరగబోయే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రాబోతున్నారని మండలంలోని ప్రతీ గ్రామం నుంచి కార్యకర్తలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక జెడ్‌పి పాఠశాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కోటి రూపాయలతో మండలానికి అంబేద్కర్ కమ్యునిటీ భవనాన్ని అందిస్తామని ఈసందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఉద్యమ చరిత్ర కలిగిన జనగామకు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈనెల 16న జనగామలో జరగబోయే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రాబోతున్నారని మండలంలోని ప్రతీ గ్రామం నుంచి కార్యకర్తలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో శాసనసబకు పంపిస్తే జనగామ ప్రాంత అభివృద్ధి కొరకు పెద్దపాలేరులా పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, రాష్ట్రనాయకులు జల్లిసిద్దయ్య, గద్దల నర్సింగరావు, దామెర ప్రభుదాస్, చిలువేరు లింగం, అర్జుల మధుసూదన్‌రెడ్డి, బీరెడ్డి జార్జిరెడ్డి, జొన్నగోని సుదర్శన్‌గౌడ్, చెన్నూరి సంజీవ, జొన్నగోని కిష్టయ్య, భూక్య జూంలాల్, అర్జుల సుధాకర్‌రెడ్డి, వంగ రామరాజు, మల్యాలసుధీర్, అంకం రాజారాం, ఖాతా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌డ్యాంలో జారిపడి వ్యక్తి మృతి

*కొడకండ్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త :*



చేపలవేటకు వచ్చి ప్రమాదవశాత్తు చెక్‌డ్యాంలో జారీపడి వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రం గ్రామశివారులో శుక్రవారం ఉదయం బయ్యన్నవాగు చెక్‌డ్యాం వద్ద పెద్దవంగర మండలం కోరిపల్లి గ్రామానికిచెందిన కొండ యాకన్న(25) చేపలవేటకు వచ్చి ప్రమాదవశాత్తు చెక్‌డ్యాంవద్ద కాలుజారీ నీటిలో పడడంతో ఊపిరాడక మరణించాడని తెలిపారు. ఈవిషయం గుర్తించి మృతుడి అక్క కాసరబోయిన మమత చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఉద్యమకారులకు ప్రాదాన్యత ఇవ్వాలి

*గార్ల, అక్టోబర్13 ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్రపోషించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాటాలు చేసిన ఉద్యమకారులను విస్మరించకుండా ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్యమకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మండల ఉద్యమకారులు పాల్గొన్నారు. రాజకీయ కక్ష్యంతో కార్యక్రమాన్ని విఫలమం చేయడం సబబుకాదని ఉద్యమకారులు ఆందోళన చేపట్టి ఈసందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మెనిపెస్టోలో ఉద్యకారులకు సముచిత స్థానంతో ప్రాదాన్యత ఇవ్వాలని లేనియెడలా రాబోకాలంలో మరో ఉద్యమానికి



సిద్దమని అన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారుల నియోజక వర్గ కన్వినర్ కొమ్మరాజు జగదీష్, నియోజకవర్గ ఉద్యమకారులు షేక్ యాకూబ్‌పాష, భూక్య శ్రీను, సాంబశిరావు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడుదాం

*గార్ల, అక్టోబర్13 ప్రభాతవార్త:*



విద్యార్థి అమరవీరుల ఆశయాల సాధనకోసం పోరాడాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం ఆవిర్భా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల పరిధి మద్దివంచ గ్రామంలో అర్ధశతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నగ్జల్బరీ శ్రీకాకుళ గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాల వెలుగులో భూర్జువా, సంస్కరణవాద సంఘాలకు భిన్నంగా విప్లవ విద్యార్థి సంఘం ఉదయించిందన్నారు. చెగువేరా సాహస స్పూర్తితో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారని, విద్యార్థిరంగ సమస్యలే కాకుండా పీడిత ప్రజల విముక్తి కావాలని ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలను చేస్తుందన్నారు. దేశంలో మోది ప్రభుత్వం విద్యారంగాన్ని కాషాయికరించడానికి సనాతన ధర్మాలను బోధించడానికి, మనువాద భావాజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కించడానికి పూనుకుంటుందని ఆరోపించారు. యూనివర్శిటీలను మతోన్మాద కేంద్రాలుగా మార్చడానికి ప్రయత్నిసునందన్నారు. రాష్ట్రంలో కేజి టూ పిజి విద్యారంగం సంక్షోభంలో కూరుకపోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు విద్యార్థులు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు పృద్విరాజ్, చందు, చింటు, సతీష్, మేఘన, సంజన, దీపిక, తదితరులున్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు

*కురవి, అక్టోబర్13,ప్రభాతవార్త*

రాష్టంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు వర్క్ అగ్రిమెంటన చేస్తూ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట అధికార ప్రతినిధి డి.వై. గిరి ఆరోపించాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో గతంలో ప్రభుత్వం మంజూరు హామి ఇచ్చిన, గత వారంరోజుల క్రితం ప్రోసిడింగ్ వచ్చిన పంచాయతీ, ఇంజనీరింగ్ శాఖల పరిధిలో రెండు నియోజకవర్గాల్లో ఏఈ, డిఈఈలు ఎన్నికల నిబందనలను ఉల్లంఘించి పనుల అగ్రిమెంట్ చేస్తున్నారన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదేశాలతో సంబందించిన జిల్లా అధికారులు తొత్తులుగా మారుతున్నారన్నారు. అధికార పార్టీకి లబ్ధిచేకూర్చే విధంగా పనిచేస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ చోరవ చూపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా ముగిసిన టెక్నో జిట్స్-2023

*చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



స్థానిక జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జయముఖి స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగిన టెక్నో జిట్స్ 2023 వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి.ట్రెడిషనల్(సంప్రదాయ దినోత్సవం)ని కళాశాల ప్రిన్సిపాల్ వి.జానకి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ తెలిసినట్లుగా సాంప్రదాయం అనేది ఒక నిర్దిష్ట సమూహం అన్నారు.సమాజంలోని వ్యక్తులు చాలా కాలం పాటు అనుసరించడం కొనసాగించే ప్రతీకాత్మక ప్రత్యేక ప్రాముఖ్యత కలిగిన నమ్మకం అన్నారు.ఒక తరం నుండి మరొక తరానికి అందజేయబడుతుంది అన్నారు.సాంప్రదాయ దినోత్సవం భిన్నత్వంలో ఏకత్వంని ప్రోత్సహించడానికి జరుపుకుంటారని తెలియజేశారు.కాగా కళాశాల యాజమాన్యం శంకర్ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయంగా ఉండటం పాతది కాదు,దాని మూలాలను ఎప్పటికీ మరచిపోని జీవనశైలి ఈ రోజు మీరందరూ ఆనందిస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.పి.శ్రీనివాస్ రావు, ట్రెజరర్ జీ.శంకర్ రెడ్డి, డీన్ అకాడమిక్ హమీత్ పాషా, వివిధ విభాగాల అధిపతులు డి.రజనీ కుమార్, సందాని , జవహర్, ప్రొఫెసర్ రామకృష్ణ రెడ్డి, వరుణ్, పున్నం చందర్, వరుణ, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ సంప్రదాయ వస్త్ర అలంకరణతో పాల్గొన్నారు.

## తిమ్మంపేట శ్రీ ఆదర్శ విద్యానికేతన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

*దుగ్గొండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట శ్రీ ఆదర్శ విద్యానికేతన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు రకరకాల పూలను తెచ్చి బతుకమ్మలను అందంగా అలంకరించి నృత్యాలు చేస్తూ సందడి చేశారు.బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడారు.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ ఆవశ్యకతను గూర్చి విద్యార్థులకు వివరించారు.రావణాసురుని గూర్చి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు సాంబ శివుడు, ఉపాధ్యాయులు కర్ణాకర్, రజిత, దండు రాజు, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాలేరువాగులోకి నీటి విడుదలపట్ల అప్రమత్తంగా ఉండాలి

*కొడకండ్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త :*

ప్రభుత్వ సూచన మేరకు పాలేరు వాగులోలోకి బయ్యన్నవాగు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రజలకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా రెవెన్యూ పోలీసుశాఖ అధికారులను గ్రామాలలో దండోరా వేయించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. పాలేరు వాగు పరివాహక ప్రాంతంలోకి పశువులుగానీ, గొర్రెలు వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రెకాపరులు, రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాలేరు వాగు ఇరువైపులా ప్రవాహ ప్రాంతాల గ్రామాల ప్రజలను సైతం అప్రమత్తం చేయాల్సిందిగా వారు పేర్కొన్నారు.

## నూతన కాంగ్రెస్ గ్రామ యూత్ కమిటీ నియామకం

*దేవరుప్పుల, అక్టోబరు 13 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం నల్లకుంట తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీని మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి ఆధ్వర్యంలో నూతన యూత్ అధ్యక్షునిగా జాటోతు శ్రీను, ఉపాధ్యక్షునిగా బానోతురవి, ప్రధాన కార్యదర్శిగా బానోతుసాయి, కార్యదర్శిగా జాటోతుసుమన్, కోశాధికారిగా బానోతు సుమన్, కార్యవర్గ సభ్యులుగా అజ్మిరా అనిల్, బానోతు శ్రీకాంత్, జాటోతు బాలాజీ, బానోతు సుధాకర్, ఆను తరణ్, సంతోష్, జాటోతు ప్రవీణ్, బానోతు గిరీష్, బానోతు అశోక్, బానోతు ప్రవీణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు శ్రీను, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, సీనియర్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి, ఎస్టీసెల్ మండల యూత్ అధ్యక్షుడు గుగులోతు నరేందర్‌నాయక్, వేణు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త :*

మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రాల లక్ష్మణ్ మాతృమూర్తి చంద్రమ్మ గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య చంద్రమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్లకుమార్, మడ్లపల్లి సునీత, తిప్పారం రమ్య, తిప్పారపు మమత, ఎడ్ల దుర్గాప్రసాద్, సింగపురం రవి, నూనెమంతుల యాకస్వామి, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పని చేసే వారికే పట్టం కట్టాలి.!

- ప్రభుత్వ పథకాలపై చర్చించుకోవాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



*భూపాలపల్లి రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:* రాబోయే ఎన్నికల్లో ప్రజలు అన్ని విధాలుగా ఆలోచించి పని చేసే వారికే పట్టం కట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని రాంపూర్, గొల్లబుద్దారం, దూదేకులపల్లి, దీక్షకుంట, పంబాపూర్ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన పదేళ్లలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రభుత్వ పథకాలకు దేశంలోనే ఒక మార్క్ వచ్చిందని స్పష్టం చేశారు. భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో 60ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూములకు పట్టాలు పంపిణీ చేసి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. హక్కు పత్రం పొందిన ప్రతీ రైతుకు గిరి వికాసం పథకం ద్వారా ఉచితంగా బోర్లు వేయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందల లావణ్య, బీఆర్ఎస్ రూరల్ అధ్యక్షుడు నాగారం సర్పంచ్ పిన్‌రెడ్డి రాజిరెడ్డి, సర్పంచ్ తాటి వెంకన్నతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సంఘమిత్ర కళాశాలలో బతుకమ్మ సందడి.!

- ముందస్తు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు

*భూపాలపల్లి రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సందడి కానవచ్చింది. శుక్రవారం కళాశాల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను జరుపగా ఉత్సాహంగా విద్యార్థినులు పాల్గొని బతుకమ్మ ఆడారు. సాంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మలను తీరొక్క పూలతో అందంగా అలంకరించి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలతో పాటు..బతుకమ్మ డీజే పాటలతో కేరింతలు కొడుతూ స్టెప్పులేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవిందర్, ప్రిన్సిపల్ హరికృష్ణ, అధ్యాపకులు మొగిళి, రాజేష్, రాజశేఖర్, మమత, ఉదయలక్ష్మీ, మౌనిక, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఓటువేసి సోనియమ్మ రుణం తీర్చుకుద్దాం

*ఇనుగుర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేసి సోనియమ్మ రుణం తీర్చుకుందామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ పథకాలను ప్రజలకు తెలియచేస్తూ ఇంటింటికి తిరుగుతూ గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మానుకోట టికెట్ ఎవ్వరు తెచ్చుకున్న భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.బీఆర్ఎస్ చెప్పె మాయమాటలకు మోసపోవద్దని,కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని సోనియమ్మ రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొట్టం మహేందర్‌రెడ్డి,చిన్నాల వెంకన్న, బిచ్యానాయక్,యాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మితే చట్టపరమైన చర్యలు

*దుగ్గొండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

గ్రామాల్లో మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై పరమేష్ అన్నారు.మండల కేంద్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న యజమానులందరిని అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కౌన్సిలింగ్ ఇచ్చారు.దుగ్గొండి తహశీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేశారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

*నెక్కొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో పెద్ద కోర్పోల్ మాజీ సర్పంచ్ మేండే కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు గై సతీష్, వెంకటతండా ఉప సర్పంచ్ దరవత్ రవి, వార్డు మెంబర్ దారవత్ సురేష్, టైలర్ మాలు శుక్రవారం దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు లౌడియా తిరుమల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, పెద్ద కోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పదాల రవికుమార్, బొద్దుపల్లి యాదగిరి, పెద్ద కోర్పోల్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యఓడు పరిపాటి కొమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలు అతిక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు: ఎస్ఐ ఓంకార్

- వివిధ రాజకీయ పార్టీల శ్రేణులకు ఎన్నికల నియమావళిపై అవగాహన

*తాడ్వాయి ప్రభాతవార్త:*



శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలాం, జిల్లా రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు ఎస్ఎస్ తాడ్వాయి పీఎస్ నందు ఎస్ఎస్ తాడ్వాయి ఎస్ఐ బోంకూరి ఓంకార్ యాదవ్ మండలంలోని వివిధ రాజకీయా పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పిలిపించి ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. ఒకవేళ ఎన్నికల నియమాలు అతిక్రమించి ఎవరైనా చేయకూడని కార్యక్రమాలు, పనులు చేసినట్లయితే వారిపై రిటర్నింగ్ అధికారి ద్వారా చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు.

## నేటి నుంచి తీరొక్క పూల జాతర

- ఎంగిలిపూలతో మొదలు
- తొమ్మిదిరోజుల పాటు వాకిళ్లన్నీ పూదోటలు
- ఆడిపాడనున్న ఆడపడుచులు
- ఉరూరా అంబరాన్నంటనున్న సంబరాలు

*పరకాల,ప్రభాతవార్త*

తెలంగాణ ఆడపడుచులు సంబరంగా జరుపుకునే వేడుక బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాదిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ.ఇదో పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అనే మాట వినగానే ముందుగా మనకు గుర్తుకు వచ్చేది పూలునైవేద్యాలు తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగ వేడుకతో ఒక్క రోజు మినహా మిగిలిన ఎనిమిది రోజుల ఒక్కో రకమైన నైవేద్యంతో బతుకమ్మకు సమర్పిస్తారు.శనివారం నుండి బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీ.ఈ తొమి ్మది రోజులు తెలంగాణలో ఆడపడుచులు రోజుకో రూపంలో బతుకమ్మను పూజిస్తారు.ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై ఆడపడచుల ఆటపాటలతో దద్దరిల్లుతోంది.తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో పువ్వులను అమ ్మవారి రూపంగా కొలుస్తారు.తొమ్మిది రోజుల పాటు ఆడిపాడి గౌరి దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూలసంబరం బతుకమ్మ పండుగ.తంగేడు మందార సీతజడపువ్వులు,గుమ్మడి గోరంటపూలు కట్లపువ్వులు గునుగు పువ్వులతో పాటు తీరొక్క పువ్వులతో బతుకమ్మ పాటలతో ఆరాధిస్తారు.ఈ వేడుక 9రోజుల పాటు ఈ పూలజాతర జరుపుకుంటారు.ఆత్మ గౌరవ పతాక బతుకమ్మ సాంస్కృతిక వైభవం బతుకమ్మ జీవన చైతన్యం బతుకమ్మ తంగేడు పూల సౌందర్య చిహ్నం బతుకమ ్మ అని ్న కలగలసి తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ ఒక్కేసి..పువ్వేసి సందమామ అంటూ నేటి నుండి బతుకమ్మ సంబరాలు ప్రారంభం కాబోతున్నాయి.తెలంగాణ సంస్కృతి స ంప్రదాయాలకు నిలువుటద్దమైన బతుకమ్మ ఉత్స వాలకు ఆడపడుచులు రెడీ అయ్యారు.పువ్వుల పరిమళాలతో ప్రతి గడపలోనూ వెదజల్లనుండి.బతుకమ్మ పాటలతో 9రోజులు తెలంగాణ హోరెత్తిపోను ంది.

## విద్యుత్ అంతరాయం

- ఏఈ లక్ష్మణ్‌నాయక్

*ఎల్కతుర్తి,ప్రభాతవార్త*

ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలలో నేడు రెండవ శనివారం కావడం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని టిఎస్ ఎన్పీడీసీఎల్ ఏఈ లక్ష్మణ్ నాయక్‌తెలిపారు.సబ్ స్టేషన్‌లో మరమ్మతులు దృష్ట్యా ఎల్కతుర్తి, చింతలపల్లి, ఇందిరానగర్, గోపాలపూర్, సూరారం, బావుపేట్ ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.ఇందుకు రైతులు ప్రజలు సహకరించాలని కోరారు.

# పైలేరియా స్క్రీనింగ్‌పై ఒక్కరోజు శిక్షణ

మహబూబాబాద్, ప్రభాతవార్త

పైలేరియా రక్తపోతల స్క్రీనింగ్‌పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని హెల్త్‌అసిస్టెంట్, సూపర్‌వైజర్‌లకు స్థానిక ఐఎంఏ హాలులో శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ శిభిరాన్ని ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి అంబరీష మాట్లాడుతూ.. కీటక జనిత వ్యాదులైన మలేరియా, పైలేరియా, డెంగ్యు, చికెన్‌గునియా వంటి వ్యాదులు సంభవిస్తాయన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించి



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ఈ నెల 16నుండి పైలేరియా నైట్‌బ్లడ్ సర్వే చేయబడునని ఈ రక్తపూతల వల్ల పైలేరియా ఉందో లేదో అని పరీక్షించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ శిరీష ఆరోగ్య కార్యకర్తలకు, సూపర్‌వైజర్స్‌కు పైలేరియా రక్తపూతలు ఎలా సేకరించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, గోపిచంద్, పురుషోత్తం, కెవి రాజు, షాహిముద్దిన్, శరత్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆర్గనైజరీ కమిటీ ఏర్పాటు



మహబూబాబాద్, ప్రభాతవార్త

సేవాలాల్‌సేన ఆర్గనైజరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు గుగులోతు నందులాల్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్‌లు తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రేమ్‌చంద్‌నాయక్‌తో కలసి వారు మాట్లాడుతూ.. నియోజకవర్గస్థాయి సమావేశంలో తీసుకున్న ఉమ్మడి నిర్ణయాలు రాబోయే ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలో త్వరలో బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రకటిస్తామన్నారు. మానుకోటలో సేవాలాల్‌సేన ఎవరికి మద్దతు ఇస్తుందో వారిదే గెలుపు ఖాయం అన్నారు. తండాలలో అనేక సమస్యలు ఉన్నాయని ఏ పార్టీ అయినా సేవాలాల్ డిమాండ్‌లకు ఏకీభవించాలన్నారు. సేవాలాల్‌సేన ఒక మ్యానిఫెస్టో తయారు చేస్తుందని దానిని ఏ పార్టీ అయితే అమలు చేస్తుందో వారికే తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ మోతీలాల్‌నాయక్, లకావత్ పద్మాబాయి, హనుమనాయక్, బాదావత్ రాంబాబునాయక్, బాలునాయక్, సురేష్‌నాయక్, దిలీప్‌నాయక్, వినోద్‌నాయక్, గణేష్‌నాయక్, బుజ్జిబాయి, లక్ష్మిబాయి, రెడ్యానాయక్, సుమన్‌నాయక్, లింగన్ననాయక్, మాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం పనిచేసే ఏకైక నాయకుడు కేసీఆర్

మహబూబాబాద్, ప్రభాతవార్త

రాష్ట్రంలో పేద ప్రజల పక్షాన నిలబడి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే ఏకైక నాయకుడు సిఎం కేసీఆర్ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లిలో 2,3వ వార్డులలో బూత్‌స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రజలకు అవసరమయ్యే ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ వారి మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు బండి ఇందిరా వెంకన్న, అంబాల జ్యోత్స్నశివకుమార్, డౌలగర్ శంకర్, వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కూలి బంధు ప్రకటించాలి



కురవి, అక్టోబర్13, ప్రభాతవార్త

భూమిలేని వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో కూలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మహసభ తురక రమేష్ అధ్యక్షతన జరుగగా చింతకుంట్ల వెంకన్నతో కలసి పాల్గొని మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీలకు పనిలేని రోజులలో పని కల్పించే గ్రామీణ ఉపాధిహామి పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధుల కోత విదిస్తూ రకరకాల కొర్రిలు పెడుతూ నిర్వీర్యపరిచే కుట్ర పన్నుతుందని విమర్శించారు. భూమిలేని నిరుపేదల వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వీరిని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని సంక్షేమ పథకాలలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని క్రమంగా వీరికి భూమిని పంచాలన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.5వేల పెన్షన్, రోజుకి రూ.600కూలి ఇవ్వాలనే కోనేరు రంగారావు సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని న్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా కన్నె వెంకన్న, అధ్యక్షులుగా బసవ కొమరయ్య, ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అప్పాల వెంకన్నలతోపాటు మరో ఏడుగురితో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్ణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, సమ్మయ్య, సారయ్య, నాగేశ్వర్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట గడ్డమీద కాషాయ జెండా ఎగురవేస్తా



మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మానుకోట గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తానని బిజెపి గిరిజనమోర్చ రాష్ట్రఅధ్యక్షుడు జాటోతు హుస్సెన్ నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని గోపాలపురంకు చెందిన 30కుటుంబాలు బిజెపిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆత్మగౌరవానికి కేరాఫ్ అడ్రస్‌గా ముదిరాజ్‌లు పనిచేస్తారన్నారు. దొంగ హామిలతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి సిఎం కేసిఆర్ గద్దెనెక్కారని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్రమోడి పథకాలకు ఆకర్షితులై ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున బిజెపిలో చేరుతున్నారన్నారు. బిజెపి పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సిద్దార్ధరెడ్డి, నాయకులు రాము, ఉప్పలయ్య, వెంకన్న, సాయి, శ్రీను, యాకన్న, రోశాలు, దుర్గేశ్, వీరన్న, ఉప్పలయ్య, నవీన్, సురేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సీట్లను అమ్ముకుంటున్న గురుకుల టీచర్లు

కురవి, అక్టోబర్13, ప్రభాతవార్త

గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్లను గురుకుల ఉపాద్యాయులు విక్రయిస్తూ ఒక్కో సీటుకు రూ.30నుండి 50వేల వరకు వసూలు చేస్తున్నారని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోతు కిషన్‌నాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్వహిస్తున్న గురుకులాల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని మండిపడ్డాడు. గురుకులాల్లో పనిచేసే ఉపాద్యాయులే సీట్లను అమ్ముకొని లక్షలు అర్జిస్తున్నారని విమర్శించారు. వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై బాధ్యులపై చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని కోరారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# గెలుపు ఓటములు సహజమే: కలెక్టర్ శశాంక



మరిపెడ, అక్టోబర్13, ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడిన వారు మళ్లి గెలుపు కోసం కృషిచేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం మరిపెడ పోలీస్‌స్టేషన్ పరిధిలో టిఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ జూనియర్ కళాశాలలో నైన్త్ జోనల్ స్పోర్ట్స్ మీట్-2023ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**-ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌ను సందర్శించిన కలెక్టర్**

బిల్లింగును రానున్న ఎన్నికలకు అధికారుల విడిది కోసం ఏవైనా మరమత్తులు ఉంటే చేయాలన్నారు. గెస్ట్ హౌజ్ ముఖద్వారాన్ని సరిచేయాలన్నారు. పచ్చదనాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ రాజును ఆదేశించారు. ఎలక్ట్రిక్‌కు సంబందించి వివిధ మరామత్తులకు పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ నర్సింహరావు, ఆర్అండ్‌బి ఈఈ తానేశ్వర్, కమీషనర్ రాజు, తహాశీల్దారు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు



మరిపెడ, అక్టోబర్13, ప్రభాతవార్త

ప్రజలు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని సోమ్లాతండాలో తొర్రూరు ఎక్సైజ్ సిబ్బంది, మరిపెడ పోలీసులు సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1500లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 50లీటర్ల నాటుసారాయి, 2క్వింటాళ్ల బెల్లం, 40కేజిల పటికను స్వాదీనం చేసుకొని బాధ్యులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ప్రశాంతమైన జీవితాన్ని గడుపాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ ప్రాంతాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పవన్‌కుమార్, జీనత్‌కుమార్, ఎండి మౌలానా, తొర్రూరు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యానాయక్‌ను కలిసిన నాయకులు



కురవి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం డోర్నకల్ నియోజకవర్గంలోని నాయకులను కలిసి మద్దతు ప్రకటించాలని కోరారు. కురవిలో మాజీ జెడ్పిటిసి కొణతం కవిత, బాదే నాగయ్యను తాళ్లసంకీసలో బిక్షమయ్యను, ఉప్పరగూడెంలో నూకల రంజిత్‌రెడ్డిని, పెద్దతండాలో కిషన్‌నాయక్‌ను, నల్లెలలో సూరయ్యను ఎమ్మెల్యేమర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన సాగుతుందని రాబోయే ఎన్నికల్లో సిఎం కేసిఆర్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, ముండ్ల రమేష్, గార్లపాటి వెంకట్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, మాజీ ఎంపిపి రాంచంద్రయ్య, భరద్వాజ్‌రెడ్డి, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలి

తొర్రూరు,అక్టోబర్ 13,(ప్రభాతవార్త)

తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న వైద్యులు,సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ బంధువు మహేందర్ కోరారు. ద్విచక్ర వాహనంపై నుండి పడి గాయపడిన మహిళ పాగంటి లింగమ్మను వైద్యం కోసం తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే వైద్యులు పట్టించుకోకపోవడంతో స్థానిక ఆర్ఎంపిని డాక్టర్‌ను పిలిపించుకొని వైద్యం చేయించుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మహేందర్ తెలిపిన



వివరాల ప్రకారం తన ద్విచక్ర వాహనంపై లింగమ్మను తీసుకొస్తుండగా పట్టణ కేంద్రంలోని అబేంద్కర్ సర్కిల్‌లో కళ్ళు తిరిగి కింద పడడంతో తలకు గాయం అయింది. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే డ్యూటీలో ఉన్న డాక్టర్లు ఓపి స్లిప్‌లో ఐదు రకాల మందులను రాసి ఇచ్చి ఏ మాత్రం పట్టించుకోలేదని దీంతో రక్త స్రావం ఆగక తమకు తెలిసిన ఆర్ఎంపిని తీసుకొచ్చి తలకు కుట్లు వెయించుకొని వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. అధికారులు విషయంపై పరిశీలన చేసి సంబంధిత వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

తొర్రూరు రూరల్, అక్టోబర్13, (ప్రభాతవార్త)

రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పార్టీ గెలుపు కోసం సైనికుల్లాపనిచేయలని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలగిరి, చీకటాయపాలెం గ్రామలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించి వారిని కంటికి రెప్పలా కాపడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్‌రెడ్డి, సుంచు సంతోష్, మేకల కుమార్, గురుకుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు హరిప్రసాద్

తొర్రూరు రూరల్, అక్టోబర్13, (ప్రభాతవార్త)

రైతు సేవ బాంధవుడు కాకిరాల హరిప్రసాద్ అని నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో హైకోర్టు అడ్వకేట్ మిట్టకోల వెంకట రామారావు హరిప్రసాద్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు సేవ చేస్తున్న చైర్మన్‌కు ఉత్తమ రైతు సేవ అవార్డును అందజేయడం జరిగిందన్నారు. ఎంతోమంది రైతులకు చేయూతనిచ్చి పార్టీలకు అతీతంగా పనిచేసినందుకు గాని ఈ అవార్డు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్, గొల్లపల్లి మహేష్, వీరస్వామి, పల్లెల రమేష్, శ్రీకాంత్, చంటి, యాకయ్య, నగేష్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం : ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

నెల్లికుదురు, అక్టోబర్ 13, (ప్రభాతవార్త)




క్రమశిక్షణ,నైపుణ్యాలు,విలువలతో కూడిన విద్య విద్యార్థి జీవితానికి ఉజ్వల భవిష్యత్‌ను అందిస్తుందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం జూనియర్ కళాశాలలో నిర్వహించుకున్న ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పొక్కుల సదానందం,ప్రధాన కార్యదర్శి నాయని వీరేందర్,గ్రంథ పాలకశాఖ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తోట అశోక్‌లు మాట్లాడుతూ....నేటి చదువుల పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదలతో ఇష్టంతో కూడిన క్రమశిక్షణాయుతమైన చదవు చదువుకునే విద్యార్థి ఎదుగుదలను ఎవ్వరు ఆపలేరన్నారు. కళాశాలలో అధ్యాపకులు భోదించే విషయాంశాలను గ్రహించి, బట్టీ చదువును పక్కన పెట్టి, అవగాహణ చేసుకుని రాబోవు పరీక్షల్లో మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు. చెడు వ్యసనాలకు గురికాకుండా,మంచి ఆలోచనలో ఉన్నత చదువుల కొరకై నిరంతరం విద్యార్థిదశను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కవిరాజు,ప్రకాష్ బాబు, సుభాష్, రఘురాం, రాంమూర్తి, బాబు,నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, అనీల్ కుమార్, స్పందన అధ్యాపకేతర సిబ్బంది కెక్కెర్ల లక్ష్మణ్,బోనగిరి గౌరీశంకర్ ,సైదా, ప్రదీఫ్,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శా

పెద్దవంగర, అక్టోబర్13, (ప్రభాతవార్త)

మండలంలోని పోచారం గ్రామానికి చెందిన గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు చింతకుంట్ల నర్సింహులు తండ్రి చింతకుంట్ల వెంకటయ్య గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలపార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి గోపాల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్యలు వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుదీర్, కుకట్ల వీరన్న, బాలునా, సారయ్య, లక్ష్మినారాయణ, యాకన్న, జెత్‌రాం, నరేష్, శంకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరీక్షల ఆదారంగా పంటలు మేలు : కెవికె శాస్త్రవేత్త డాక్టర్ మాలతి

నెల్లికుదురు, అక్టోబర్ 13, (ప్రభాతవార్త)



రైతులు పంటలతో నష్టపోకుండా,ఆర్థికంగా ఎదుగాలంటే భూసార పరీక్షల ఆదారంగా పంటలు పండించిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కెవికె శాస్త్రవేత్త డాక్టర్ మాలతి రైతులకు వివరించారు. శుక్రవారం మండలంలోని ఆలేరు రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై శాస్త్రవేత్తలు సలహాలు,సూచనలు అందచేశారు. రైతులకు పత్తి, మిరుప, మొక్కజొన్నలతోపాటు ఆయిల్‌ఫాం సాగు, ఆయా పంటల్లో వచ్చే చీడ,పీడ తెగుళ్ళు నివారణ చర్యలపై రైతులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ, శాస్త్రవేత్తలు కిషోర్,రాంబాబు,మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రాకేష్, ఏఈఓలు, రైతులు గోపాల్‌రెడ్డి, కొరె శ్రీనివాస్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం

తొర్రూరు,అక్టోబర్ 13,(ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి జ్యోతి తెలిపారు. ఎస్‌జిఎఫ్‌వ ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి 17,19 ఏండ్ల బాలబాలికల రగ్బీ పోటీలు డివిజన్ కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల,యతిరాజారావు పార్కులో ప్రారంభమైనాయి. ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడలకు ఆదరణ పెరిగిందని రగ్బీ క్రీడలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దు తున్నామని తెలిపారు. ఈ క్రీడ పోటీల్లో 6వందల మంది క్రీడాకారులు 30 మంది టెక్నికల్ ఆఫీసర్లు 1వంద మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. షూటింగ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,క్రీడా కన్వీనర్ చెడుపెల్లి ఐలయ్య, రాష్ట్ర పరిశీలకులు యూసఫ్ ఖాన్, బిస్మన్న, రమేష్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, సునీల్, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలను ఇంటింటి తీసుకెల్లాలి

నర్సింహులపేట, అక్టోబర్ 13, (ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి కార్యకర్త ఇంటింటికి తీసుకెళ్లాలని కాంగ్రేస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా మాట్లాడుతూ....కాంగ్రేస్‌పార్టీ రాబోవు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇంటింటికి తీసుకెళ్ళి,పార్టీ గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికుల్లా ప్రచారం చేస్తూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకుల రమేష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్,జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్,ఎస్టీసెల్ మండల అధ్యక్షులు నాయక్, రజనికాంత్‌రెడ్డి, రామకృష్ణ, చిర్ర సతీష్, యాదగిరి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు,అక్టోబర్ 13,(ప్రభాతవార్త)

గత మూడు పర్యాయాల నుండి పాలకుర్తి నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం తెలంగాణ రా ష్ట్ర అధ్యక్షుడు సురేష బాబు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే తొర్రూరు మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ఎర్రబెల్లి దయాకర్ రావు 2014 నుండి పెద్ద చెరువును మినిట్యాంక్ బండ్‌గా చేస్తానని చెప్పి ఇంత వరకు దాని ఊసే లేదని ప్రజలను మభ్య పెడుతూ శంకుస్థాపనలు, శిలాఫలకాల వరకే అభివృద్ధి కనబడుతుందని విమర్శించారు. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి పాలకుర్తి నియోజక వర్గంలో అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధరి సిద్దు, శివ, అభయ్, రఘు, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్డెమ్మకు వీడ్కోలు



గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త
బతుకమ్మ పండుగకు ముందు తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన బొడ్డెమ్మ వేడుకలు ముగిసాయి. ప్రతి నిత్యం బాలికలు, యువతులు, గృహిణులు తమ తమ ప్రాంతాల్లో బొడ్డెమ్మలను పెట్టి సాంప్రదాయ రీతిలో వేడుకలు నిర్వహించారు. కాగా వేడుక ముగింపు సందర్భంగా గురువారం రాత్రి బొడ్డెమ్మలను ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేసారు. ఇందులో భాగంగా గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 4 నుండి బొడ్డెమ్మ వేడుకలను ప్రారంభించి తొమ్మిది రోజుల పాటు బొడ్డెమ్మ ఆటలు ఆడారు. బొడ్డెమ్మ, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేసారు. చివరి రోజైన గురువారం రాత్రి కూడా ఆలయ ప్రాంగణంలో భారీ బొడ్డెమ్మను తీరొక్కపూలతో తయారు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వాహనంపై పెట్టి బొడ్డెమ్మను పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఆట పాటలతో హోరెత్తించారు. అర్ధరాత్రి వరకు ఈ సందడి కొనసాగగా అనంతరం పాకాల వాగులో బొడ్డెమ్మను నిమజ్జనం చేసారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా బొడ్డెమ్మ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాగా నేటి నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలకు సంబంధించి తొలిరోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. ఇందు కొరకు మండల కేంద్రంలోని ఆలయ ప్రాంగణాలన్నింటినీ శుభ్రం చేసి వేడుకలకు సిద్ధం చేసి ఉంచారు.




# అంకిత భావంతో బాధ్యతలు నిర్వహించాలి




గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త
క్షేత్ర స్థాయిలో వైద్య సేవల్లో పాలుపంచుకుంటున్న ఆశ వర్కర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలని, తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి శాతం కొనసాగించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష కోరారు. మండలంలోని భూపతిపేట గ్రామంలోని రైతు వేదిక భవనంలో అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల పరిధిలో పని చేస్తున్న ఆశ వర్కర్లకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గర్భిణీలు, బాలింతల విషయంలో, మధుమేహం, బిపిలతో బాధపడే వారికి అందించే చికిత్సల గురించి పలు సూచనలు చేసారు. నవజాత శిశువుల సంరక్షణలో భాగంగా ప్రతి శిశువుకు పుట్టగానే ముర్రుపాలు అందించే విధంగా తల్లులకు అవగాహన కలిగించాలని, రెండు సంవత్సరాల లోపు పిల్లలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి, గ్రామాల్లో ముప్పయ్యేళ్ళ పైబడి ఉండి రక్తపోటు, మధుమేహం వ్యాధులతో బాధపడుతున్నవారికి అందించే చికిత్సల గురించి ఆశాలకు డిఎంహెచ్ఓ అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో వైద్యాధికారిణి యమున, సిహెచ్ఓ కృష్ణార్జునరావు, ఎస్‌యుఓ శ్రీనివాస్, లోక్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల చెక్‌పోస్టు వద్ద రూ.1.10 లక్షలు స్వాధీనం



గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త
మండలంలోని భూపతిపేట జాతీయ రహదారిపై నిర్వహిస్తున్న ఎన్నికల చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలో భాగంగా శుక్రవారం ఒక వ్యక్తి నుండి రూ.1.10 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. దైనందిన తనిఖీలో భాగంగా శుక్రవారం కూడా చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఓ మారుతి కారును సోదా చేయగా వరంగల్‌కు చెందిన కారు డ్రైవర్ సీతారాం వద్ద రూ.1.10 లక్షలు గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఆ మొత్తానికి సంబంధించిన సరైన ఆధారాలు సీతారాం చూపించకపోవడంతో డబ్బును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు కూడా తమ వద్ద రూ.50 వేల కంటే ఎక్కువగా ఉంచుకొని ప్రయాణించవద్దని, అంతకన్న ఎక్కువ మొత్తం ఉంటే దానికి సరైన ఆధారాలు చూపించాలని అన్నారు. ఈ తనిఖీలో పిఎస్ఐ వంశీధర్‌తో పాటు చెక్‌పోస్టు అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక దృక్పథం కలిగిన వారే దేశ భక్తులు

మోడీ, కెసిఆర్ మాటల గారడీలకు మోసపోవద్దు




మహబూబాబాద్: ప్రభాతవార్త ప్రతినిధి
దేశంలో కుల మతాలకతీతంగా, సమాజం పట్ల బాధ్యతాయుతమైన ఆలోచనలతో ప్రజాస్వామిక దృక్పథం కలిగిన పౌరులే నిజమైన దేశ భక్తులని హైకోర్టు విశ్రాంత జడ్జి చంద్రకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో పివైఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర ఎనిమిదవ మహాసభల్లో భాగంగా నిర్వహించిన ప్రతినిధుల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధికి, నూతన భారతదేశ నిర్మాణానికి విద్యార్థి, యువత శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించే ఆలోచనలు కలిగి ఉండటం చాలా కీలకమన్నారు. దేశంలో ఒక్క రైల్వే రంగంలోనే 2.74 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వివిధ రంగాల వారీగా 60 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి భర్తీకి దేశంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాలు ప్రయత్నించకుండా విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. దేశాభివృద్ధిలో విద్యారంగమే కీలకమని, అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యకు 25 శాతం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే మన దేశంలో బిజెపి ప్రభుత్వం 4 శాతం, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం 6.5 శాతం నిధులు మాత్రమే కేటాయింపులు చేయడం దుర్మార్గమని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు విద్యార్థులను శాస్త్ర, సాంకేతిక రంగాలవైపు ప్రోత్సహిస్తుంటే మన దేశంలో మాత్రం యువతను కులం, మతం, సనాతన ధర్మం అంటు యువతను తిరోగమనం వైపు నడిపిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలకులు ప్రజలకిచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి ఇప్పుడు కొత్త హామీలతో ప్రజలను మోసం చేస్తూ మళ్లీ అధికారపీఠం ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వీరి మోసపూరిత మాటలకు యువత బలి కావద్దని అన్నారు. మోడీ, కెసిఆర్‌లకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సమాజ మార్పు కొరకు జరిగే ప్రజా పోరాటాల్లో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. దళిత, గిరిజన, ఆదివాసీ అట్టడుగు ప్రజల సంక్షేమం కొరకు జరిగే ప్రజాపోరాటాల్లో యువత భాగస్వాములు కావాలన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కొరకు ప్రగతిశీల యువకులు పెద్దెత్తున ఉద్యమించాలన్నారు. ప్రతినిధుల సభ ప్రారంభానికి ముందు పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె కాశీనాథ్ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ప్రదీప్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతినిధుల సభ అమరవీరుల ఆత్మశాంతికి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. మహాసభల్లో అరుణ్ అరుణోదయ కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఆకట్టుకున్నాయి. సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రాజ్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్‌లు ఈ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు ఎన్‌వి రాకేష్, వాంకుడోతు అజయ్, సైండ్ల యాకయ్య, కందాలరంగయ్య, ఇరుగు అనిల్, కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, వెంకటేశ్వర్లు, ఉమ్మగాని సత్యం, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపించండి



గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త
ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని ఆదరించి పార్టీ అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని దామరవంచ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ తుక్కుగూడ బహిరంగ సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టిన మరు క్షణమే ఈ గ్యారంటీ పథకాలు అమలుకు శ్రీకారం చుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీపాల్‌రెడ్డితో పాటు చంటి స్వామి, రాజిరెడ్డి, రవి, బాలునాయక్, వెంక్‌రెడ్డి, రాసమల్ల యాకయ్య, యాదగిరి, బిక్కు, వీరన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ పాఠశాల విద్యార్థుల ఎంపిక



కేసముద్రం రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త
రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని కల్వల మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు అజంత, శ్రావణి, తేజలు ఎంపికైనట్లు పాఠశాల బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రావు తెలిపారు. అక్టోబర్15,16వ తేదీల్లో కాకతీయ యూనివర్సిటీ హన్మకొండలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కోచ్ ప్రేమ్‌కుమార్, పుష్పాల సంజీవరావు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రూపస్, పిడి లలిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ గంటా సంజీవరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మీనారాయణలు విద్యార్థినిలను అభినందించారు.

# హమాలీ కూలీ రేట్లు పెంచాలి



కేసముద్రం, అక్టోబర్ 13, ప్రభాతవార్త
పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లను కూడా పెంచాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి శివారపు శ్రీధర్, మండల అధ్యక్షుడు మిట్టగడుపుల వెంకన్న డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం మార్కెట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వారు అందజేసారు. అనంతరం మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈనెల 30 తో కూలీ రేట్ల ఒప్పంద గడువు ముగుస్తున్నందున కూలీ రేట్లకు సంబంధించి నూతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేసారు. పాత కూలీరేట్ల ఒప్పంద గడువు ముగుస్తున్నందున కొత్త ఒప్పంద రేట్ల కొరకు మార్కెట్ పాలకవర్గం ముందుకు రావాలని, కార్మికులతో చర్చించి వారు కోరిన రేట్లకు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ యూనియన్, మిల్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బండి రాజు, ఉపాధ్యక్షులు జిలుకర బాబు, యాకుబ్‌పాషా, జాటోతు మంజుల, తార, హేమ, నీల, సూర్య, జోగేందర్, నాగు, శ్రీను, సురేష్, సూరయ్య, కృష్ణ పాల్గొన్నారు.

# సి-విజిల్ యాప్ ద్వారా ఎలాంటి ఫిర్యాదులైనా చేయవచ్చు

**- జిల్లాఎన్నికల అధికారి**

**సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సి-విజిల్ యాప్ ద్వారా ఎలాంటి ఫిర్యాదులైనా చేయవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సి-విజిల్, ఐటీ కమ్యూనికేషన్స్ సిబ్బందికి శిక్షణ తరగతులు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ట్రేనర్స్ చే పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ఎలాంటి



ఫిర్యాదులైనా చేయవచ్చునని తెలిపారు. వెంటనే జిల్లా ఎన్నికల అధికారి, ఫ్లయింగ్‌స్క్వాడ్ స్పందించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. అందుకు కావాల్సి న సాంకేతిక నైపుణ్యం పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మీడియా మానిటరింగ్ సెల్లులో సిబ్బంది మూడు దఫాలుగా లోకల్ కేబుల్ ఛానల్స్, జిల్లా దినపత్రికలు పరిశీలించడం జరుగుతుందని, అందుకు కావాల్సి న శిక్షణ సంబంధిత సిబ్బందికి ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సెక్షన్ల వారీగా నిర్వహిస్తున్న వివరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి పనులు పారదర్శకంగా వేగంగా వెంటనే పూర్తి చేయాలని, అన్నివిధాలుగా సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. శిక్షణ తరగతులలో ఐటీ, కమ్యూనికేషన్, ఫ్లయింగ స్క్వాడ్, మీడియా రిలేటెడ్ సిబ్బంది, సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయ బతుకమ్మ పండగ సంబరాలు శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ సతీ సమేతంగా ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అత్యంత ప్రతిష్టాత్మకంగా సాంస్కృతిక సాంప్రదాయపద్దంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగ ముఖ్యమైందని ఈపండుగను తెలంగాణ ఆడపడుచులు ఆటపాటలతో నిర్వహించడం జరుగు తుందన్నారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్



ఆచార్య బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపల్ ఆచార్యహనుమంతు, ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ రమేష్, బోదనేతర సిబ్బంది, విద్యార్థులు ఆడి పాడారు.

# అధ్వానంగా ఐటిడిఏ పరిపాలన..?

**-వెనుకబడిన ఏజెన్సీ ఆదివాసీల అభివృద్ధి -గ్రీవెన్స్ డేలో అర్జీల పరిష్కారం ఏది ..? -కాలయాపన చేస్తున్న పాలకమండలి సమావేశం -అభివృద్ధిలో అడుగంటి పోతున్న పథకాలు -చేతివాటం చూపుతున్న ఆ ముగ్గురు అధికారులు -ఏజీసీ రాష్ట్ర కార్యదర్శి దుగ్గి చిరంజీవి ఆరోపణ**



మేడారం, ప్రభాతవార్త ::

ఆదివాసీల అభివృద్ధి కోసం ఐటిడిఏ కార్యాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెలకొల్పారు. కానీ ఐటిడిఏ పరిపాలన ఆదివాసీల అభివృద్ధిపై శ్రద్ధ పెట్టడం లేదని అధ్వానంగా మారిందని, ఆరోపణలు వస్తున్నాయి. పదేండ్ల కాలంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పట్టించుకోకపోవడంతో అందులో పనిచేస్తున్న ముగ్గురు అధికారులే రాజ్యమేలుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఆదివాసీల అభివృద్ధి ఏజెన్సీ గ్రామాలలో వెనుకబడి పోయింది. ఇదిలా ఉండగా గత ఏడాది ఐటిడిఏకు ఐఏఎస్ అధికారిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో ఆదివాసీలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కానీ ఐటిడిఏ పీవో ఇచ్చిన ఆదేశాలను కింది స్థాయి అధికారులు పక్కన పెట్టడంతో ఆదివాసీల ఆశలు ఆవిరైపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్ డేను నిర్వహిస్తూ గ్రామాలలోని ఆదివాసీలు సమస్యల పరిష్కారం కోసం అర్జీలు పెట్టుకోగా వాటిని పరిష్కరించాలని గ్రీవెన్స్ డేలోనే పీవో సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. కానీ పీవో ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ఆదివాసీలు ఇచ్చిన అర్జీలను చెత్తబుట్టలో పడవేస్తున్నారని, వాటి పరిష్కారమైతే కావడం లేదని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి దుగ్గి చిరంజీవి ఆరోపించారు. వారం రోజులుగా ఐటిడిఏ పరిధిలోని పలు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆదివాసీ ప్రజలు పైన చెప్పిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా గ్రీవెన్స్ డేలో ఇచ్చిన అర్జీలు పరిష్కారమయ్యే వరకు తాను ఊరుకునేది లేదన్నారు. అంతేకాకుండా 10 సంవత్సరాల కాలంగా ఐటిడిఏలో పాలకమండలి సమావేశాన్ని నిర్వహించడం లేదన్నారు. పాలక ప్రభుత్వంలోని మంత్రులు ఈ పాలకమండలి సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఐటిడిఏ పీవోనే పాలకమండలి కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారని, ప్రాజెక్టు అదికారి పాలక మండలి సమావేశాన్ని నిర్వహించేందుకు తేదీని ప్రకటించి మంత్రులను పిలవాలని సూచించారు. గతంలో కూడా ఏసీబీ అధికారులు ఐటిడిఏపై దృష్టి పెట్టి ఒక దఫాగా దాడులు నిర్వహించినా సంఘటనలు ఉన్నాయన్నారు. మరో దఫాగా కూడా ఏసీబీ అధికారులు దృష్టి పెట్టే అవకాశం ఉందన్నారు.

# ఏనుమాముల మార్కెట్‌లో కలెక్టర్ తనిఖీ

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

ఏనుమాముల మార్కెట్ ఆవరణలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి తనిఖీ చేశారు. ప్రతి నెల



చేసే తనిఖీల్లో భాగంగా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాడ్ గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. కలెక్టర్ ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం గోడౌన్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. షార్ట్‌సర్క్యూట్‌కు ఆస్కారం లేకుండా చూడాలని కలెక్టర్ అన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన సిపిగా అంబర్‌కిషోర్ ఝూ

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా అంబర్ కిషోర్ ఝూ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. సాయంత్రం పోలీస్ గెస్ట్ హౌస్‌కు చేరుకుని సాయుధ పోలీసులు వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు కమిషనరేట్ కారా ్యలయానికి చేరుకుని నూతన పోలీసు కమిషనర్ ఇంచార్జీ సిపి నుండి బాధ్యతలు తీసుకున్నారు.

# ఎన్నికల నియమాలు అత్రికమిస్తే చట్ట రీత్యా చర్యలు: ఎస్ఐ ఓంకార్

-వివిధ రాజకీయ పార్టీల శ్రేణులకు ఎన్నికల నియమావళిపై అవగాహణ



తాడ్వాయి ప్రభాతవార్త:

శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ గౌస్ అలాం, జిల్లా రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు ఎస్ఎస్ తాడ్వాయి పీఎస్ నందు ఎస్ఎస్ తాడ్వాయి ఎస్ఐ బోంకూరి ఓంకార్ యాదవ్ మండలంలోని వివిధ రాజకీయా పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పిలిపించి ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. ఒకవేళ ఎన్నికల నియమాలు అత్రికమించి ఎవరైనా చేయకూడని కార్యక్రమాలు, పనులు చేసినట్లయితే వారిపై రిటర్నింగ్ అధికారి ద్వారా చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు.

# ఎలక్షన్లు అనగానే ఆగం కావొద్దు

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

ఎలక్షన్లు అనగానే ఆగం కావద్దని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం వరంగల్ పశి ్చమ నియోజకవర్గ బూత్ కన్వీనర్‌ల సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడారు. పశి ్చమ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టెందుకు సిద్దంగా ఉన్నారన్నారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్దానంలో నిలిపేలా అభివృద్ధి, సంక్షేమ జొడెద్దులుగా ముందుగా తీసుకెళ్లిన బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. గత పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి గడపకు తీసుకెళ్లి ఓట్లు అడగాలన్నారు. ప్రతి ఒక్క బూత్ కన్వీనర్ పార్టీ విజయానికి అవసరమైన కార్యచరణ రూపొందించుకోవాలన్నారు. ఇప్పుడు ఒక్క చాన్స్ అని కాంగ్రెస్ అడుగుతోంది. ఈ 75ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో కా ంగ్రెస్‌కు 11 చాన్సు తిచ్చాం. అప్పుడు చేయలేని పనులు ఇప్పుడు చేస్తారా అప్పుడు రైతుబంధు, రైతుబీమా, సాగునీరు, తాగు నీరు, ఉచిత కరెంట్, విద్యా స ంస్దలు ఎందుకు పెట్టలేదని ప్రజలు ప్రశ్నించేల బూత్ స్దాయిలో మీటింగ్ పెట్టి వివరించాలన్నారు. ఆగం కాకుండా ఆలోచించి పని చేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.